Reg. No. 1118

విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

31,3985

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY, 8-6-1944 No. 59

రోయెన్ వద్ద భీకరయుద్ధం

రెండవరంగం: మిత్రపురోగమనం

గంటగంటకూ అధిక శత్రు ప్రతిఘటన

ఛెర్బోర్గ్ – కేన్ రస్తా ప్రాంత ఆక్రమణ

లండన్, జూన్ 6 :

ఫ్రెంచికోస్తావై మిత్రసేనలు జయప్రదంగా దిగగలిగిన వని మంగళవారంరాత్రి పొడ్డుపోయినతర్వాత వెలువడిన మిత్రకార్యాలయప్రకటన తెలియజేస్తున్నది.

రెండుస్థానాలలోదిగిన మిత్రసేనలు దక్షిణదిశగా చాలామైళ్ల వరకు టాంకులసహాయంతో చొచ్చుకుపోయినవని జర్మన్ డి. ఎన్. బి వార్తా సంస్థ మంగళవారంమధ్యాహ్నం ప్రకటించింది.

జర్మన్ ఫిరంగులు నిర్విరామంగా అగ్నివర్షం కురిపిస్తున్నప్పటికీ, మిత్రసేనలు ఇప్పటికీ విచ్చలవిడిగా దిగుతూనే వున్నవని ఇదే జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటన తెలియజేస్తున్నది

జర్మన్ అధికారంలోంద పనిచేసే పారిస్ రేడియో ఇలా ప్రకటిస్తున్నది. "ఛెర్బోర్గ్ పట్టణ ఆక్రమణకై జనరల్ ఐసెన్ హోవర్ తన బలాలను లక్ష్యపెట్టనట్లు ఇప్పుడు స్పష్టపడుతున్నది."

"మిత్రరాజ్య దండయాత్రదళాలు విల్లర్స్‌సర్మర్, ట్రూవిల్లే అనే రెండుస్థానాలకు మధ్యగా సముద్రతీరంలో బీచ్ హెడ్డును ఏర్పాటు చేసుకోగలిగినవి. దీని పొడవు 22½ మైళ్లు వుంటుంది" అని అధికార జర్మన్ వార్తాసంస్థ ప్రకటన తెలుపుతున్నది.

జర్మన్ విదేశవార్తాసంస్థ ఇలా ప్రకటిస్తున్నది : "ఛెర్బోర్గ్-కారెంటాన్-కేన్ పట్టణాలను కలిపే రస్తాలో ఉభయపార్శ్వాలను మిత్ర పారాషూట్‌దళం పట్టు విడవకుండా స్వాధీనపరచుకున్నది."

రహస్యాయుధాలు

లండను, జూన్ 6:

బ్రిటిషు, ఫ్రాక్టరీలలో రహస్యాయుధాలు నిర్మించిన పరిగతి సన్నాహాలు ఇప్పుడు పెల్లడి చేస్తున్నది. ఆ ఫ్రాక్టరీలలోని పనివారలకు సైతం ఆ సంగతి తెలియదు. పరమరహస్యంగా ఈ విషయం వుండిపోయింది.

ప్రతిష్టంభనా పరిష్కారానికి సర్. దలాల్ మధ్యవర్తిత్వం

కాంగ్రెస్ కార్యవర్గసభ్యులను కలుసుకోడానికి గాంధిజీకి అవకాశమివ్వ ప్రభుత్వసంకల్పం

ప్యారీలాల్ వ్యాఖ్యయెడ ఢిల్లీవర్గాల సంతృప్తి

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 6:

జయకర్‌గారికి గాంధిజీ వ్రాసిన లేఖపై పారీలాలు వివరణము యిచ్చుట సామాన్యంగా అందరికి సంతృప్తి కలుగజేసినది. ఆగస్టుతీర్మానము విషయమై యితరులు గావించు వాదములను విన మహాత్ముడు సిద్ధముగా నున్నాడనియు, 'నేను సదరు తీర్మానమును ఉపసంహరించుకొన జాలను' అని మహాత్ముడు చెప్పుటకు కారణము తనకు అధికారము లేకపోవుట నలననే యనియు, పారీలాల్ చెప్పినమాటలు ప్రతిష్టంభనము నింకను సడలించుటకు కారణభూతము కావచ్చునను అభిప్రాయము కలిగించినవి. దేశమునందలి ప్రస్తుత స్థితిగతులను మనమునందుంచుకొని మహాత్ముడు ఆగస్టు తీర్మానముపై తన వ్యక్తిగతాభిప్రాయములను తెలియజేసినయెడల గాంధిమహాత్ముడును వర్కింగ్ కమిటీ సభ్యులును సమాలోచనలు జరుపుటకు ప్రభుత్వమువారు చాల సుముఖముగా నుందురు. దళాల్‌గారు వావెలు ప్రభువుకును, కాంగ్రెస్ వారికిని మధ్యవర్తిగానుండి ఇరువురిమధ్య యేర్పడిన అపోహలను తొలగింప సహాయపడునని యూహింపబడుచున్నది. సారాంశ మేమనగా, స్థితిగతులు గత వారమునం దున్నంత నిరాశాజనకముగా లేవు.

ఈ సారి మిత్రసేనలు మరో చోట దిగవచ్చు

రెండవరంగంచర్యలు : చర్చిల్ ప్రసంగం

లండన్, జూన్ 5: రెండవరంగం చర్యలపై కామన్సుసభలో బ్రిటిష్ ప్రధానమంత్రి చర్చిల్ ఇలా ప్రసంగించాడు : "ఈ చర్యలు అతి సంతృప్తికరంగా సాగుచున్నవి. ప్రారంభం పొదుగునా మిత్రరాజ్యబలములు దిగినవి. కొన్ని తావులలో, అవి అనేకమైళ్ళ లోపలికి ప్రవేశించినవి. విమానాలద్వారా చాల సైనికబలం దించబడినది. ఇటువంటి చర్య ఇంతగా మునుపెక్కడా జరగలేదు. ఈ చర్యలో కలిగిన నష్టం అతి స్వల్పం; కార్యక్రమం సక్రమంగా కొనసాగిపోయింది.

"యూరప్‌గడ్డపై మిత్రరాజ్యబలములు కొన్ని తెల్లవారుజామున దిగినవి. నాజీ దాస్యాముక్తికై జరిగే ఈ కృషిలో, ప్రప్రథమంగా ఫ్రెంచికోస్తాపై దెబ్బ పడింది. సముద్రమార్గంలో శత్రునిర్మితమైన అడ్డంకులు అనుకున్నంత బాధ కలిగించలేదు. 11,000 ఓడలవరకం ఆంగ్ల-అమెరికను విమానాలు ఈ చర్యలలో పాల్గొనడానికి సర్వోద్ధంగా వున్నవి. ఇందులో 4000 పెద్దనౌకలున్నవి. ఇతరత్రా అనేక వేల చిన్ననావలున్నవి. ఇవన్నీ నార్మండీదాటినవి. ఇది బ్రహ్మాండమైన నౌకాబలం. రంగంలో చర్యలన్నీ అనుకున్నట్లుగానే జరిగిపోతున్నవి. అద్భుతంగా ప్లాను వేశారు! ఇది చాలా పెద్దప్లాను. భూమ్యాకాశ సముద్రమార్గాలలో గంతులు వేయవలెను. త్రివిధమైన చర్యలను సమైక్యం చేయవలెను. ఈ శక్తిత్రయం పరస్పరం అతి సన్నిహితమై ప్రవర్తించవలెను. ఇది గాక, గాలి, ఆలస్య, వెనుక-ఇవన్నీ సమస్యలే అవుతున్నవి. అయితే ఇప్పటికే ఆకస్మికంగా శత్రువుపైబడి మిత్రబలములు జయములను సాధించినవని చెప్పవచ్చును. ఇంకా ఇలాగే ఇకముందు కూడా శత్రువుకు ఆకస్మికసంఘటనలను మిత్రబలములు పరిచయం చేయగలవని ఆశిస్తున్నాము. ఇప్పుడారంభమైన ఈపోరు చాలకాలంవరకు గొప్పదవుతూ, తీవ్రతరమవుతూ వుంటుంది దీని భవిష్యద్గతు నాన్నిగూర్చి నే నేమీ ఇప్పుడు చెప్పదలచుకోలేదు. ఒకమాటమాత్రం ఖాయం. ఈ చర్యలలో పాల్గొనేవారంతా సంతోషభావంతో కృషిచేస్తున్నారు. మిత్రరాజ్య సైన్యము లన్నింటియందు ఆంగ్ల - అమెరికన్ సైనికులు భ్రాతృవాత్సల్యం కలిగివున్నారు. జనరల్ ఐసెన్‌హోవర్, మాంట్‌గోమరి గారలలో అందరికీ సంపూర్ణవిశ్వాసంగలదు. ఈ చర్యలలో పాల్గొనే సైనిక బృందములకు అవసరమైన దేదీ తక్కువకాలేగు. సర్వం శ్రద్ధతో సేకరించబడినది.

కేన్ ప్రాంతంలో పోరు

"విమానాలలోవచ్చి దిగిన సేనలు దిట్టంగా స్థావరములలో నిలకొనినవి. సేనల తర్వాత సేనలు దిగుతూనేవున్నవి. నష్టాలు స్వల్పంగా వున్నవిగాని అనుకున్నంతగా మాత్రం లేవు.

"కేన్ ప్రాంతంలో పోరు సాగుతూ వున్నది. మిత్రబలము దారిలో ఎదుర్కొన్న మొదటి నాలుగైదు అడ్డంకులను దాటుకుని పోతున్నది."

ఈ పర్యాయం ఫ్రెంచికోస్తాలో దిగడం లేదా?

నార్మండీలో దిగిన దండయాత్ర చర్యలను గురించి, చర్చిల్ చేసిన ప్రసం

2 వ పేజీ చూడుడు

ఛెర్బోర్గ్‌కు తూర్పుగా భీకర ఎదురుదాడులు

న్యూయార్క్, జూన్ 7:

ఛెర్బోర్గ్‌కు తూర్పుగా మిత్రసేనలపై భయంకరమైన ఎదురుదాడులు సాగుతున్నవని జర్మను విదేశ వార్తాసంస్థ ప్రకటన తెలుపుతున్నది

ఛెర్బోర్గ్‌కు దక్షిణంగా నిన్న జర్మను సేనలకు, ఆంగ్లో - అమెరికను సేనలకు మధ్య ఘోర ప్రతిఘటన జరిగిందని కూడా జర్మను వార్తా సంస్థ తెలుపుతున్నది.

నార్మెల్ దీవులలో దిగిన మిత్రసేనను జర్మనులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని జర్మను న్యూస్ ఏజన్సీ ప్రకటన తెలియజేస్తున్నది.

ఓర్నీవద్ద కొత్తసేనలు దిగుతున్నవి

జర్మను విదేశ వార్తాసంస్థ బుధవారం ఉదయం ఇలా ప్రకటించింది :

మరికొన్ని మిత్రసేనలు ఓర్నీ ప్రాంతంలో దిగుతున్నది. భారీనౌకలు ఈసేనకు సహాయపడినవి. ఘోర యుద్ధాలు జరుగుతున్నవని బెర్లిన్ మిలిటరీ వర్గాలకు తెలుస్తున్నది."

ఛెర్బోర్గ్- కారెంటాను- కేన్ పట్టణాలను కలిపే రస్తాను మిత్రసేనలు నరికివేసినవి. ఛెర్బోర్గ్ ఆక్రమణే ఐసెన్ హోవర్ సేనానికి ప్రస్తుత లక్ష్యం. ఛెర్బోర్గ్‌కు తూర్పుగాను, రోయెనువద్దనూ భయంకరమైన ఎదురుదాడులు జరుపుతున్నట్లు జర్మనుప్రకటన తెలియజేస్తున్నది. గంట గంటకూ శత్రుసేనల ప్రతిఘటన ఎక్కువవుతున్నది.

జర్మను అధికారం కింద పనిచేసే పారిస్ రేడియో ఇలా ప్రకటిస్తున్నది: "బ్రహ్మాండమైన మిత్రరాజ్య నౌకాదళం ఒకటి ఛెర్బోర్గ్ సమీపంగా తరలివస్తున్నది. మాంచ్, కాల్వడాస్ ప్రాంతాలలో ప్రస్తుతం నాల్గుస్థానాలలో పోరు సాగుతున్నది. గంటగంటకు జర్మను ప్రతిఘటన తీవ్రతరమవుతున్నది."

టాంకుల సహాయంతో మిత్ర పురోగమనం

కారెంటోన్ రోడ్డు వద్ద ఘోరయుద్ధం

"జూన్ 5-వ తేదీ అర్ధరాత్రికిరాంచెముందుగా మిత్రవిమానాలు శత్రుస్థానాలపై దాడులు ప్రారంభించినవి ఈదాడులు సూర్యోదయంవరకూ సాగుతూనే వున్నవి లీహ్రీకీ, ఛెర్బోర్గ్‌కు మధ్య దిగిన పారాషూట్‌దళాలలో ఒకటి కారెంటాన్ - వాలాన్ రోడ్డుకు ఉభయపార్శ్వాలను ఆక్రమించుకోగలిగింది. ఈ పారాషూట్ దళానికి వాయుమార్గాన అదనపు సహాయం పంపబడింది. ఈరోడ్డుకద్ద ఇప్పుడు ఘోర యుద్ధం జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

మిత్రరాజ్య విమానాలు (9-వ దళానికి చెందినవి) శత్రుస్థానాలపై దాడులు జరపడానికి వెళ్లినప్పుడు శత్రువిమానాలు ప్రతిఘటించనే లేదట.

జర్మన్ న్యూస్ ఏజెన్సీ ఇలా ప్రకటిస్తున్నది: ఇనిగ్నీ - కారెంటెన్ ప్రాంతంలో ప్రస్తుతం యుద్ధం జరుగుతున్నది. ఇది వైర్ నది ముఖద్వారంవద్ద వున్నది. అట్లాంటిక్ తీర రక్షణకై నియోగించబడిన జర్మన్ సేనలు మిత్ర పారాషూట్ దళాలను ప్రతిఘటిస్తున్నవి. కేన్, ఇనిగ్నీల మధ్య మిత్రసేనలు కోస్తాలో రెండు చోట్ల కాలుపెట్టగలిగినవి. అనేక టాంకులు కూడా దించబడినవి. ఈ టాంకుల సహాయంతో మిత్రసేనలు దక్షిణదిశగా చొచ్చుకు పోయినవి, సెయింటు వాస్టు లాహోగ్ అనే గ్రామమువద్ద మిత్రసేనలు మరీ విశేషంగా దిగినవి." ఇనిగ్నీ వైర్ నది ముఖద్వారానికి రెండు మైళ్ల దూరంలో వున్నది. కారెంటెను ఛెర్బోర్గ్ ద్వీపకల్పంలో ఇనిగ్నీకి

2 వ పేజీ చూడుడు



కొహిమానుంచి మరికొన్ని శత్రుసేనల ఉపసంహరణ

మోగాంగ్‌రంగాన మిత్రపురోగమనం

సింహళం, జూన్ 6 : కొహిమారంగంనుంచి మరికొన్ని శత్రుసేనలు వెనక్కి తగ్గటం, బిషణ్‌పూర్ రంగంలో శత్రుసంహారం సాగుతూండటం, మిట్కినా పుత్తరకొనను మిత్రపురోగమనం - ఇవీ, ఇవాళ యుద్ధవిశేషాలు.

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది. మిట్కినా పుత్తరకొనను స్టిల్వెల్ సేనలు ఒక శత్రుస్థావరాన్ని పట్టుకొన్నయి. కామేంగ్ ఆగ్నేయంగా శత్రు తిరుగుదాడి తిరగగొట్టబడింది. పెటన్, టంబొంగ్కా గ్రామాలు మిత్రవశమైనయి. మోగాంగ్‌నదికి పశ్చిమాన రోడ్డు కిరువైపులా మీ సేనలు పురోగమిస్తున్నయి. కాస్సీ దక్షిణాన మాన్సాప్రాంతి ప్రదేశం టంగోయన్ పట్టుకున్నాం. జెయాంజవ్ దక్షిణంగా రోడ్డుపై అడ్డువేశాం.

ఇంఫాల్, ఉఖ్రుల్ రస్తా ప్రాంతాల్లో 3, 4 తేదీలలో గస్తీసేనలు తలపడినయి' బిషణ్‌పూర్ రంగాన నింతుకాంగ్‌లో ఒక్కచోట తప్ప మిగతా అన్నిచోట్ల శత్రుశేషం లేకుండాచేశాం. కొహిమా తూర్పున శత్రువు ఇంకా తగ్గాడు జెస్నా మీ దక్షిణాన ఒక శత్రుముఠాకు నష్టం కలిగించాం. ఆరదురావద్ద ఏమీ మార్పు లేదు. ఆరఖాన్‌లో మామూలు గస్తీచర్యలు సాగుతున్నాయి."

మిట్కినాలో శత్రుసంహారం జరుగుతోందని స్టిల్వెల్ ప్రకటన తెలుపుతోంది. పట్కాం ఉత్తరాన ఒక ప్రదేశం, దక్షిణాన, నైరృతిన నాల్గు స్థావరాలు మనచే జిక్కినయి. ఫోర్టు హార్టు లోయలో టియాంజవ్‌నద్ద రోడ్డుకు అడ్డువేశాం. ప్రధాన బంవద్ద శత్రు తిరుగుదాడిని తిరుగగొట్టాం. బాంకాక్‌పై 5వ తేదీనమిత్రవిమానాలు పెద్దదాడి జరిపినయి. రైల్వే స్థావరాలపై బాంబులు వర్షించబడెను. శత్రువిమానాలు శతఘ్నుల ధ్వనులు భోరుగొల్పినయి. కొద్దిశత్రువిమానాలు ఎదురువచ్చినయి. పట్కాంపైచాలాసంటలుకనిపించినయి.

మిట్కినా నైరృతిన ఒక శత్రు తిరుగుదాడి తిరుగగొట్టబడిందనీ, దక్షిణాన ఒక 100 గజాలు మిత్రసేనలు ముందుకు వచ్చినవనీ స్టిల్వెల్ ప్రకటన చెబుతోంది.

మోగాంగ్ రంగాన శత్రు నిరోధాన్ని నిర్లక్ష్యంచేసి ప్రక్రాన్‌సాకెన్ ఆక్రమించుకోవటానికి మైనాసేనలు మళ్లినయి. సంకావరకు మరి కొన్ని సేనలు పోటెత్తూ వెళ్ళినయి.

బెజవాడ పిల్లుల్ గిడ్డంగిలో మంటలు

రూ 3 లక్షలు వుండునని బెజవాడ అంచెనా

బెజవాడ, జూను 7 :

ఇవాళ సుమారుగా ఒక ఫిల్ము కంపెనీకి చెందిన గిడ్డంగిలో నిప్పు అంటుకొని మంటలు లేచినవి. చాలా అడుగుల ఫిల్ము కొన్ని సెగ తెచ్చి పూర్తిగా తగలబడిపోయింది. నష్టం మూడులక్షల రూపాయలుండని అంటున్నారు. సెల్యులాయిడ్ మండటంవల్ల ఫైర్ ఇంజన్లువచ్చినా కొంతసేపుదాకా ఆ బిల్డింగ్ దరిజేర లేకపోయినయి ఆ ప్రాంతమంతా పచ్చని నీలిరంగు మంటలతో ప్రకాశించింది. ఫైర్ ఇంజన్ల రాకవల్ల మిగతా ఫిల్ము కంపెనీలకు మంటలు వ్యాపించలేదు. 45 పెట్టెలు ఫిల్ము పట్టి లున్నవి తగలబడిపోయినయి అగ్నికి కారణం తెలియలేదు.

జాసీవద్ద పోరాటం

జర్మనుల రేడియో టార్పెడో ప్రయోగము

మాస్కో, జూను 5 :

రుమేనియా సరిహద్దుప్రాంతాలలో జాసీగద్ద జాసీకి ఉత్తరంగాను, వాయవ్యంగాను నిన్నటిదినం శత్రువులు చాలా టాంకులతో ఎదురుదాడులను జరుపగా శత్రుసేనల నన్నింటిని రష్యనులు వెనుకకు తరిమివేసిరి. జూను 5 వ తేదీ నియా యుద్ధరంగంలో 48 జర్మను బాంబరులు 42 జర్మను విమానాలు ధ్వంసం చేయబడెను.

జూను 5 వ తేదీని అన్నిరంగాలలోను 48 జర్మను విమానాలు పడగొట్టబడెను.

రష్యను విమానాలు వెళ్లి జాసీసమీపంలో అనేక రైల్వేస్టేషనులందున్న రైలుబండ్లమీద బాంబులువేసెను.

ఎదేశాలకు గాంధిజీ పంపు సందేశములు

ప్రత్యేక నిషేధం లేవు

బొంబాయి ప్రభుత్వ ప్రకటన

బొంబాయి, జూను 6:

బొంబాయి ప్రభుత్వమువారు పత్రికలకు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: ఇతరదేశముల యందలి సంస్థలడుగు ప్రశ్నలకు గాంధిజీ ఒసగు ప్రత్యుత్తరములు సెన్సారు చేయబడునని యిటీవల ఒక వార్త ప్రకటింపబడెను. ఈ వార్తవల్ల కలుగు దురభిప్రాయములు తొలగించుటకై ఈ ప్రకటన గావింపబడుచున్నది. ఇతరదేశములకు మహాత్ముడు తెలుపు విషయములపై ప్రత్యేకనియమ నిషేధములేమియు విధింపబడలేదు. భారతదేశమునుండి వెలుపలికి వెళ్లు ఉత్తరములు, తంతివార్తలు కేవలము సైనిక కారణములకుగాను సెన్సారు చేయబడుచున్నది. గాంధిజీ వ్రాయు ఉత్తరములు, పంపు తంతివార్తలు తక్కినవానివలెనే పరిగణింపబడును.

శ్రీనివాసశాస్త్రి సందేశం

బొంబాయి, జూన్ 6:

మద్రాసు మితవాద నాయకుడు శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారు నేటి సాయంకాలము జుహూలో మహాత్ముని సందర్శించెను. ఇప్పుడు మద్రాసులోనున్న సైటు అడ్వకేట్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు పంపిన సందేశమును ఆయన మహాత్ముని కర్పించెనని తెలియుచున్నది. వెంకట్రామశాస్త్రిగారు కాశ్మీరు వెళ్ళుచున్నారు. (అ. ప్రె.)

వైస్రాయికిగాంధిజీలేఖ

గాంధిజీ వైస్రాయికి లేఖ వ్రాశారని అనుకొంటున్నారు. జూహూ గాంధిగ్రామ్‌లో ఈ వార్తను ధ్రువపరచనూ లేదు. కాదనలేదు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా'

మహాత్ముని ఆరోగ్యాభివృద్ధి

డాక్టరులు నేడు మహాత్ముని పరీక్షించిరి. ఆయనస్థితిలో మార్పేమియు లేదనియు, ఆయన ఆరోగ్యము అభివృద్ధియగుచున్నదనియు తెలియుచున్నది కొంకి పురుసుబాడ్యమునకు మహాత్ముడు లేపటి నుండియు మందుపుచ్చుకొనును. అ. ప్రె.

మహాత్మా గాంధిగారి కిష్టపడిన మందు "బెట్రికారిను బితిలిను" అనునది, మదరాసు ఒనరలు ఆస్పత్రిలో తప్ప యింకెక్కడ దొరకనందున, ఒక బ్యాచ్ మాత్రం వుంచే, అది నిన్నను మోటారు ద్వారా పంపబడెను.

గాంధిజీని పరీక్షించుటకు రోజువు ప్రకారము నాడు వచ్చుచున్నట్లు డా॥ బి. సి. రాయ్‌గారు గాంధిగ్రామ్‌కు తెలియజేసెనని తెలియుచున్నది. డా॥ రాయ్‌గారు వచ్చిన తరువాత వైద్యులందరు ఆలోచించుకొని మందు చేయవలసిన చికిత్సను నిర్ణయించెదరు డా॥ బి. సి. రాయ్‌గారు సూచించిన బ్రోషధము గాంధిగ్రామ్ చేరినది. పదరాసు నండియు, మైసూరునుండియు యితర మందులు రాగానే మహాత్ముడు మందు ప్రారంభించును యు. ప్రె.

డీగాల్ ఉద్బోధ

లండన్, జూన్ 6:

"మహా సంగ్రామం ఆరంభమైనది. ఇది ఫ్రాన్సుకొరకై జరిగేయుద్ధం. ఇది ఫ్రెంచి యుద్ధమే" అని నేడు జనరల్ డీగాల్ స్వదేశీయులను ఈ విధంగా ఉద్బోధించినాడు: "ఫ్రెంచివారు మూడు ముఖ్యమైన సంగతులను గమనించవలెను: ఫ్రెంచి ప్రభుత్వం, స్థానిక నాయకులు ఇచ్చే ఆజ్ఞలను శిరసా వహించవలెను. మిత్రరాజ్య ఫ్రెంచి సైన్యాలతో కలిసి, ఫ్రెంచివారు శత్రుబలముల వెనుక భాగాలలో పోరాడవలెను. సులభంగా ఖైదీలుగా చిక్కిపోరాదు. ఏమీ పోట్లాడకుండా, చిక్కిపోవడం కన్నా అవమాన కరమైన విషయం మరొకటిలేదు "ఫ్రాన్సు పోలేదు. విజయం మనకే తథ్యం."

డఫ్ కూపర్‌ను (ఆంగ్ల రాయబారి) వెంట బెట్టుకొని డీగాల్ చర్చిల్ ఆహ్వానంపై లండన్ వచ్చాడు. బ్రిటిషు ప్రధాన మంత్రి, డీగాల్ మిలిటరీ సంబంధమైన అతి ముఖ్య విషయాలను గూర్చి చర్చించాడు. విముక్త కాగానే ఫ్రాన్సు పరిపాలనకై అవసరమగు చర్యలను గురించి కూడా చర్చ జరిగింది.

జనరల్ డీగాల్ ఐసెన్‌హోవరును కలుసుకొని రెండు రోజులక్రితం చర్చించాడు. ఫ్రెంచి దేశీయుల నిరోధం మిత్రబలములకు బాగా తోడ్పడు తుందని మిత్రబల సర్వ సైన్యాధిపతి విశ్వాసం.

రాజుగారి సందేశం

లండను, జూను 6:

ఇదే పరిశోధనయు మనీ, అందరు ఈ సమయంలో ధైర్యంగా నిల్చి వుండవలెననీ రాజుగారు ప్రజలకు హెచ్చరిక జేశారు.

కావలెను

ఒక లంకాషైర్ లేక కాట్నిస్

బాయిలర్ 20' × 6' సైజు, 100 మొదలు 125 పౌనులు ప్రెజరు-మంచి స్థితిలో నున్నది కావలెను. వివరములకు:—కృష్ణా మిల్సు, ఆదోని.

లేతు అమ్మకము

కొద్దిగా మాత్రమే వాడినది. క్రొత్తదిగా వున్నది. 10 అంలు పొడవు 8 అంలు స్టెంటరు, 12 అం॥ బెడ్, ఇంగ్లీష్ సెల్ఫు అట్టింగు, మ్యూ॥ కటింగ్ సాలిడ్, గేర్సు, కోన్ కాంటరు, ఫేస్‌ప్లేట్, డాగ్ చక్, సెంటర్ చక్ గాప్‌బెడ్ వగైరాలతో పూర్తిగా అమ్మబడును. వివరములకు: కృష్ణా మిల్సు, ఆదోని.

కావలెను

దేవస్థానం సత్రములు, యితర బిల్డింగులు, మంచినీటి - పంటచెరువులు మరమ్మతులనిమిత్తం సీల్డు టెండర్లు 30-6-44 తేదీలోగా కావలెను. మరమ్మతులు స్వభావములున్నూ, టెండర్లనుగురించిన నిబంధనలున్నూ, ప్లాన్లూ, యెస్టిమేట్లను గురించిన యావత్తు వివరములున్నూ, దేవస్థానం ఆఫీసులో శెలవుదినములలో తప్ప ఉదయం 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల లోపుగా తెల్సుకొనవచ్చును.

దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల ఏలూరు వా॥ గో॥ జిల్లా 3-6-44 } లంక లక్ష్మణస్వామి, బి. యె. మేనేజరు, దే. టి. దేవస్థానం.

నోటీసు

కోర్టాఫ్ వార్డ్సు మేనేజిమెంటులో నున్న విశాఖపట్నంజిల్లా సాలూరు యెస్టేటుయిలాకా ఫారెస్టుసెట్లు సంతలును క్రొత్త 1354 ఫసలికి సాలూరు సమస్థానం మేనేజరువారికవలన 15-6-44 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు మక్కువ మకాములోనున్న 19-6-44 తేదిని మధ్యాహ్నము 3 గంటలకు సాలూరులోను వేలం వేయబడును గాన కావలసినవారు వచ్చి పాడవచ్చును. వివరములకు యస్టేటు మేనేజరు సాలూరు అని వ్రాయవచ్చును.

సాలూరు యెస్టేటు, సాలూరు 6-6-44 } యం. ఏ. రహీమ్, మేనేజరు.

వేలం నోటీసు

విజయనగరం సమస్థానం యిలాకా రణస్థలం తాణాలో చేరిన ధర్మవరం గ్రామంతాలూకు, సుమారు య 1529-78 సెంట్లు విస్తీర్ణంగల బంజరుభూములు సానహక్కు ప్రేమియముకు 15-6-44 తేదీలను శ్రీవిజయనగరంఎస్టేటు కలక్టరువారిచే బహిరంగముగా ధర్మవరం మకాంలో యాలం వేయించబడును. పూర్తివివరములకు రణస్థలం తాణా అమీనుగారికి వ్రాసిన తెలియగలవు.

యాలం భూముల వివరం

(1) పురునుడుతోటలకు పనికివచ్చే యిసుకదిబ్బలు సుమారు య 697-94

(2) వ్యవసాయమునకు పనికివచ్చే బంజరుభూములు సుమారు య 831-84

య 1529-78

(సం.) కె. ఎన్. అనంతరామన్, ఐ.సి.యస్. యెస్టేటు కలెక్టరు.

పేరు, ప్రఖ్యాతి, ఐశ్వర్యం పిలిం నటులుగా చేరి, పేరుప్రఖ్యాతి, ఐశ్వర్యం గడించండి. వివరాలకు 2 అణాల స్టాంపులతో వ్రాయండి. 6(2-57)

E. A. ACADEMY, LTD., P. Box No. 233, Lahore.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"నికలైన్ హైరాయిలు" (కిష్టుడు)

వెంట్రుకలు మొంగకనికినా సరే, ఆకులాగ్రంగా నల్లగా నగుపడాలంటే చేయుము. ఇది 10 రంగరాములకు పైగా ఉన్నదనే వాడండి. నిశ్చయించుకుండి నదు. రంగు కలుపడం మానవిద్యయంది. నేటినుంచే ఉపయోగించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, పైనాబజారురోడ్డు, మద్రాసు. స్టాకిస్టులు:—సి. జె. సేతీ, 2, బండర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

ఘనసారచందిని

ఎరుపు, చనిమి, తెలుపుగల శగలు, మూత్రపు మంట, త్రిల దుసుమువ్యాధులకు పత్రాయుధం. అనుపానమునకు చందిని. అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.

పి. శి. వి. అండు కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరేచేరి, నెల్లూరుజిల్లా. మదరాసు బ్రాంచు:— 7, పిళుమొదలివీధి, బార్టిటౌన్, పెళిట్టు లాడ్జి ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ 1944 సం॥ జూన్ 8 గురువారం

సూ॥ వి॥ రా 11-23 మూ॥ ప 2-4 వర్జ్యం ప 12-29 మొ॥ వ॥ రా 11-22 మొ॥ 12-55 కు

బ॥ తృతీయ జూన్ 9 శుక్రవారం

సూ॥ తృ॥ రా 9 41 పూ॥ సా॥ ప 1-20 వర్జ్యం రా 9-0 మొ॥ 10-32 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ గురువారము

రైతుల అవస్థలు

గత రెండేండ్లలో ధాన్యపు ధరలును, ఇతర పంటసరకుల వెలలును హెచ్చుటవలన, ఈ దేశమునందలి రైతు జనబాహుళ్యముయొక్క స్థితి మెరుగుగనున్న దనియు, వారి కష్టములు తీరెననియు తలంచుట, అధికారులకును దేశమునందలి ఇతరవర్గములవారికిని పరిపాటియైనది. ఇట్టి యభిప్రాయ మెంత పొరపాటో, మొన్న జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా మహాసభయందు రైతు నాయకుల ప్రసంగముల గూర్చిన దెలియగలదు. వారిలో శ్రీ కొమ్మిరెడ్డి బాపయ్యగారు సూచించినట్లు బస్తా ధాన్యము ధర, గత మూడేండ్లలో రెట్టింపు మాత్రమే పెరిగినది. "కాని రైతుకు కావలసిన వ్యవసాయ పరికరముల ధరలును, రైతు కుటుంబమునకు కావలసిన జీవితావశ్యకతల వెలలును అనేకరెట్లు పెరిగిపోయినవి." అందుచే, యుద్ధపరిస్థితులచే గల్గిన ఈ ధరల పెరుగుదలచే రైతుల ఆర్థికస్థితి అభివృద్ధి పొంద లేదు సరిగదా, వెనుకటికంటె గూడ వారిస్థితి హీనమైనది.

అట్టిస్థితిలో రైతుల పంటసరకగు ధాన్యపు ధరకు కలిగిన మగు కంట్రోలు నేర్పరచి, బస్తారు 10-4-0 ల కంటె ఎక్కువకు అమ్మరాదనియు, కొనరాదనియు కొందరు జిల్లా అధికారులు నిర్బంధించుట అక్రమమని రైతు నాయకులాక్షేపించుటయందాశ్చర్యము లేదు, ఇంతమాత్రమున రైతులు యుద్ధపరిస్థితులలో ప్రజల కష్టపెట్టి లాభముదీయుట కెత్నించుచుండిరని తలంపరాదు. బాపయ్యగారు "అన్నివస్తువుల ధరలను కంట్రోలు చేసి ఆ ధరల కవి రైతుల కందు నటుల రేషను కార్డుల నొసగినచో ధాన్యపు ధర కంట్రోలు నకు రైతున కెట్టి ఆక్షేపణయు నుండద"ని చెలుపుచున్నారు. ఈ వాక్యము, రైతుజన బాహుళ్యముయొక్క పైఖరిని స్పష్టముగ వెల్లడించు ననుటకు సందియము లేదు. అయినను కొన్ని జిల్లాల యందలి అధికారులు, రైతుల స్థితి నేమాత్రము గమనింపక, ధాన్య సంపాదనకు రైతులపై నిర్బంధ చర్యలకు గడంగుచుండుట విస్మయము గల్గింపక మానదు. బియ్యపు ధరల హెచ్చింపకయే రైతుల కప్పటికంటె సరస మగు వెలల కొనగుటకు అవకాశ మున్నను గూడ అధికారు లట్టి పద్ధతుల ననుసరింపక, రైతుల ఆదాయమును తగ్గించుటకే ప్రయత్నించుచుండుట విపరీత మనక తప్పదు.

ఒక వైపున ధరల కంట్రోలు చేసి, రైతు ఆదాయమును తగ్గించిన అధికారులు మరియొకవైపున ధరలు హెచ్చినవను కారణముచే కృష్ణా గోదావరీ డెల్టాలలో రిసెటిల్మెంటు రేటులు నమలు జరిపి, పన్నుల హెచ్చించుటయు కాంగ్రెసు మంత్రివర్గము ఆరంభించిన శిస్తు రిమిషనులకు రద్దుచేయుటయు మరింత ఆశ్చర్యముగల్గింపక మానదు. ఈధరలు యుద్ధ పరిస్థితులచే పెరిగిన వనియు, కేవల మవి తాత్కాలికమైన వనియు అధికారులు గూడ అంగీకరించెద రని నమ్మెదము. యుద్ధము ముగియగనే మరల సీధరలు ఒక్కమారుగ పడిపోవునను విషయమును గురించి గూడ అనుమానముండదు. ఇట్టి తాత్కాలికమగు ధరల పెరుగుదలను అవకాశము గొని భూమి శిస్తుల శాశ్వతముగ హెచ్చించుట ఏటి న్యాయము! చట్టబద్ధముగ రైతులు చెల్లింపవలసిన శిస్తులు గాక యుద్ధపత్రములు, నేవింగ్సు సర్టిఫికెట్లు, యుద్ధవిరాళములు అను అనేక పేర్లతో, అధికారులు రైతులనుండి వసూలు చేయుచున్న మొత్తముల కంతు లేదు. వీని నన్నిటిని రైతు ఎట్లు చెల్లింపగలడు! విపరీతముగ హెచ్చిపోయిన ఖర్చులతో వ్యవసాయము నెటుల సాగింపగలడు! తన కుటుంబము నెటుల పోషించుకొనగలడు! ఈ విషయములను అధికారులే మాత్రమైన ఆలోచించి యున్నచో, శిస్తుల నిపుడీవిధముగ హెచ్చించియుందురా?

రైతునకు సంబంధించిన విషయములలో అధికారవర్గ మీరీతిగ వ్యవహరించు చుండుటకు రయితుల లోపముగూడ కొంత వరకు లేదని చెప్పుటకు వీలులేదు. ఇతర పరిశ్రమలలో నున్న ప్రజలవలె వ్యవసాయ పరిశ్రమయందున్న రైతులు బలవత్తరమగు సంఘములుగ నేర్పడి తమ కష్టముల గురించి ఆందోళన మొనర్చుచుండుటలేదు. ప్రస్తుతము, ఆందోళన చేయువారి స్థితియే అంత మాత్రముగనున్నది. ఇక ఆందోళన చేయని వారి కష్టముల గురించి ఆలోచించువారెవరు! రైతు జనబాహుళ్యము తమ కష్టముల నివారించు కొనగోరుచో, ఈ లోపమును తొలగించుకొనవలసియున్నది.

యుద్ధచరిత్ర తయారుచేస్తున్నారు

లండన్, జూను 6:

ఇంకా యుద్ధావసాన సమయంకను చూపుమేరలో లేకపోయినా మిత్రరాజ్య విద్యాశాఖా మాత్రుల సంఘంవారు త్వరలో ఆక్రమిత అనాక్రమిత ప్రాంతాల్లో ప్రచారానికిగాను యుద్ధచరిత్రలు వ్రాస్తున్నారు. అంతా తటస్థంగా వాస్తవమైన విషయాలనే పేర్కొంటూ యుద్ధకారణాలను సర్దిగా చెప్పటమే వారి సంకల్పమట. అది అచ్చంగా అధికార ముద్రవుండే చరిత్రేకాదు. మంత్రులంతా విషయ నిర్ధారణలోగూడా ఏకాభిప్రాయులుగా లేరు కేబినెట్లోకి గూడా అయా జాతులకు అనుగుణంగా అనువదింపజేస్తారు ఇప్పుడు 20 రాజ్యాలవారికైనా ముందు ఈ సంఘంలోకి లాక్కొస్తారు. అమెరికా ఆమోదాని కెదురుచూస్తున్నారట!

బియాక్ దీవిపై మిత్రవ్యూహం

వైరృతి పసిఫిక్, జూను 6:

జపాన్ న్యూగినీలో బియాక్ విమానాశ్రయాలపై అమెరికను సేనలు దూసుకు పోతున్నాయని అధికార ప్రకటన చెబుతోంది. అమెరికా గస్తీనౌకాలు పరిశత్రు విమానాలను చేలకు కూల్చినవి. మరొకదాన్ని పట్టుకొని యుండవచ్చు మనోవరికాపల ఒక శత్రు డివిజ్యాయపై దెబ్బతీసినందువల్ల అది మునిగియుండవచ్చు. మూడు చిన్న పడవలు నాశనం చేయబడినవి. మరొకటి నాశనం చేయబడింది. బ్రిటిషు న్యూగినీలో బలక్, హుంపా సముద్రప్రాంతాల్లో బాంబులు వేయబడెను.

ఇటలీలో బడోలియో కొత్త ప్రభుత్వవర్గం

ఇటలీ, జూను 6:

ఇటలీలో రోమునగరం మిత్రవశమైందనవక, రోమునగరంలోని నాయక ప్రముఖులతో కూడిన కొత్త ప్రభుత్వవర్గమును ఏర్పాటుచేయవలెనని బడోలియోను అంబర్గో రాకుమారుడు కోరెను. బడోలియో పాత ప్రభుత్వవర్గపు రాజీనామాను అంగీకరించవలసినది. కొత్త మంత్రివర్గం ఏర్పడే వరకు పాత మంత్రివర్గం అమలులో నుండును.

చర్చిలు ప్రసంగము

1 వ పేజీ తరువాయి

గాన్ని బట్టిచూడగా రెండు ముఖ్యవిషయములు తెలుస్తున్నవని రాయిటర్ విలేఖరి వ్యాఖ్యానిస్తున్నాడు. మొదటిది: ఇప్పటి చర్య గొప్పదేగాని ఇది మొదటిది మాత్రమే. రెండవది: ఈసారికూడా మిత్రబలములు ఫ్రెంచి కోస్తాలో నే దిగుతవని అనడానికి వీలులేదు. ఇప్పటి ఈ చర్య ఉద్దేశ్య మిది యని నిర్ధారింపబూనకోవడం అప్రస్తుతం.

ఇకమీద నౌకాసైనికబలముల యుద్ధచర్యలకు అనుకూలమైన రీతిని జర్మనీపై, ఇతర అక్షరాజ్య దేశాలపై విమానదాడులు జరుగుతవి. ఇప్పటికే, జర్మను పాంజర్ దళాల గమనానికి, ఇతర యంత్రసామగ్రి సరఫరాకు ముఖ్యమైన చాల వంతెనలను మిత్రరాజ్య విమానాలు దాడుల మూలంగా ధ్వంసం చేసినవి.

ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 6:

ఫ్రాన్సులో చర్యలు క్రమవిధానం ప్రకారం అనుకున్నట్లే సాగిపోతున్నవి 2 అమెరికన్ డివిజ్యాయర్లు సైనికులనదింపే మరోకనౌక మాత్రమే అమెరికా బలగస్టాలు.

గత డిసెంబరులో టెహరాన్‌లోనే ఈదండయాత్రా సమయం నిర్ణయమయిందని పత్రికాప్రతినిధులతో నేడు ప్రెసిడెంటు రూజ్‌వెల్టు ప్రకటించాడు. ఈ సమయంలో ఈ చర్య జరగడం మార్షల్ స్టాలినుకు సైతం చాలా సంతృప్తి కలిగించిందని నిశ్చయమైన తేదీ నిర్ణయం గత కొలది రోజులక్రిందటే జరిగిందనీ ఆయన చెప్పాడు

విజయం కొరకై రూజ్‌వెల్టు ప్రార్థన

వాషింగటను, జూను 6:

దండయాత్ర విజయం కొరకై, ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు ఈ వేళ రాత్రి దేశమంతటా జరిగే ప్రార్థనలలో పాల్గొంటూడని అధికారికత్వా ప్రకటించారు.

అంతిమ విజయం: మాంట్‌గోమెరీ విశ్వాసం

లండను, జూను 6:

రెండవరంగ ప్రారంభానికి పూర్వం జనరల్ మాంట్‌గోమెరీ పత్రికాప్రతినిధులకు ఈక్రింది సందేశాన్ని అందజేశాడు: "రెండవరంగ ఫలితంపట్ల నాకు సంపూర్ణ విశ్వాసంవున్నది. సముద్రతీరం మిత్రసేనలను పరాభూతం చేయడానికి రోమెల్ ప్రయత్నించవచ్చు. బ్రిటన్, అమెరికాలు అమోఘ సహకారాన్ని ప్రదర్శిస్తున్నవి. జర్మనులు ఎక్కువకాలం పోరాడలేరని నా ఉద్దేశం. జర్మను సేనానుల కంటె జర్మను సైనికులే గట్టివాళ్లు. జర్మనులు చాలా కాలంగా పోరాడుతున్నారు. కాబట్టి, మానసికంగా దౌర్బల్యం ఏర్పడివుండాలి" తనసేనలకు ఒక సందేశంలో మాంట్‌గోమెరీ ఇలా తెలియజేశాడు: "మొదటి దెబ్బతీసే గౌరవం మనకు లభ్యమైంది."

సైనికులకు ఐసెన్‌హోవర్ సందేశం

లండను, జూను 6:

దండయాత్రలో పాల్గొనే సైనికులకు ఉత్సాహం పురిగొల్పుచు వారిద్వితీయాధిపతులు పొగడుచూ జనరల్ ఐసెన్‌హోవర్ ఒక సందేశాన్ని సైనికులందరికీ అందజేశాడు. శత్రుబలములు శక్తివంతమైనవనీ, అవి మొండిగా పోరాడగలవనీ చెప్పి అందుచేత గట్టిగానిచ్చి శత్రుబలములతో కడవరకుపోరి విజయం సాధించవలసిందని సర్వసేనాధిపతి ఈ సైనికులను ఉద్బోధించాడు.

ఐసెన్‌హోవర్ కార్యక్రమం

"సుప్రీమ్" కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: "ఫ్రాన్సుపై దండయాత్రను ప్రారంభించడానికి జనరల్ ఐసెన్‌హోవర్ తన క్యాంపునుంచిమోటారుకారుడ్రైవరుతో రాత్రి ఐసెన్‌హోవర్ ఈ మహాయత్న నిర్ణయానికి వచ్చాడు. తన ప్లానును గురించి ఇరువు యుద్ధసలహాదారులతో గంటన్నరసేపు చర్చించాడు. ఇలేడు దండయాత్రకు ముందు 7 గంటలసేపు పర్యటనం చేసి, విమానాశ్రయాలను అన్నిటినీ తనిఖీచేశాడు."

మార్షల్ పెటా హెచ్చరిక

మిత్రబల దండయాత్ర చర్యలకు తోడ్పడి, జర్మనీ ఆక్రమణకు, పరిసాధింపను సురకోవద్దని ఫ్రెంచిప్రజను మార్షల్ పెటా హెచ్చరించాడు.

వెలెట్రీ మిత్రవశమైనది

రోమ్ నగరంలో మిత్రమండలి పతాకములు

రోము, జూను 6:

రోము నగరంలోని పెద్దపెద్ద భవనములన్నింటిమీదను మిత్రమండలి పతాకములు ఎగురుచున్నవి. కొలది గంటల క్రిందటనే రోమునగరంలోని జర్మను లంతా రోమును ఖాళీచేసి వెళ్లిపోయిరి. గత రాత్రి ప్రొద్దుగ్రుంకేవరకూ జర్మనులసాయుధపహారాదార్లు రోమునగరమధ్యలో ఇంకా తిరుగుచునే యున్నవి. జర్మనులు పంచిన తలయెత్తలేకుండా చాలా న్యూనత పొందినట్లుగా ఉన్నారు. (1) రీటీవైపుకన్నూ (2) సైపైబ్రోనైపుకన్నూ పోయే రస్తాలమీదుగా జర్మనులు పోవుచున్నారు. రోమునగరద్వారకాపిటోలైను కొండమీద ఇటాలియను త్రివర్ణపతాకం ఎగురుచున్నది. రోం నగరాన్ని జర్మనులు విడిచిపెట్టి పోవునప్పుడు నగరంలో పెద్ద భవనములను వేనిని కూడా నాశనం చేయకుండా వెళ్లిపోయినారు. జర్మనుల సొంత సామగ్రిని కొంత ధ్వంసం చేసికొని వెళ్లిరి. కొన్ని బారకీచులను ధ్వంసం చేశారు. నగరంలో కుళాయిల నీటిసప్లయి, విద్యుద్దీపాలకు విద్యుత్తు సక్రమంగా సప్లయి అవుతూనే ఉన్నాయి.

పైబరునది వంతెనలు

పైబరునదిమీద నిర్మితమైయున్న 14 వంతెనలలో 11 వంతెనలు చెక్కుచెదరకుండా ఉన్నాయి.

మిత్రసేనలు రోమునగరం దాటి పడమరగా 8 మైళ్లు ముందుకు పోయినవి మిత్రమండలి తొలూకు ఫ్రెంచి సేనలు కొన్ని రోమునగరానికి తూర్పుగా 18 మైళ్లలో పెద్ద రాజమార్గంమీద నన్న టివోలీ అనే పట్టణమును ఆక్రమించెను. ఇది అనీనునదిమీద ఉన్నది.

వాటికాను సురక్షితం

రోమనుకాతలిక్కు క్రయిస్తవ జగద్గురు పీఠమగు వాటికాను ప్రక్కనుంచి మిత్రసేనలు వైతొలగి ముందుకుపోయెను. కాని, వాటికానుతో జోక్యం కలుగజేసికోలేదు.

బ్రిటిషుసేనలు, అమెరికనుసేనలు ప్రస్తుతం రోము నగరానికి తూర్పుగాను ఆగ్నేయంగాను ముందుకు చొచ్చుకొని పోవుచున్నవి. పోనదినుండి దక్షిణంగా ఉన్న ప్రస్తుత యుద్ధరంగంవరకు విస్తరించియున్న రైలుమార్గములమీద మిత్ర విమానాలు నిన్న ఎక్కువగా బాంబులు వేసెను.

మిత్రసేనలు ప్రస్తుతం పైబరునదినుండి 5 మైళ్లు ముందుకువెళ్లినవి. పాలెనా అనే రైలుస్టేషనును, కొన్ని పర్వతప్రాంత స్థానములను జర్మనులు విడిచిపెట్టిపోయినారు.

రోము విమోచనం బ్రిటిష్ ప్రధాని ప్రసంగం

లండను, జూను 6:

నేడు కామన్సు సభలో చర్చిలు ప్రధాని యుపన్యసించుచు ఇట్లు చెప్పెను:—

ఈ రోమునగరం శత్రువులవశమందుండి విమోచింప బడినది. ఇది చాలా గొప్ప విశేషము. గత 5 మాసములనుండియు ఇటలీలో మనము సాగించుచుండిన నిరంతర పోరాటఫలిత మిది.

ఆండియో సముద్రతీర ప్రాంతములో జరిగిన యీ పోరాటమందు మిత్రమండలి సేనలలో 20 వేలమంది నష్టమైనారు. జర్మనుసేనలలో 25 వేల మంది నష్టమైనారు రోమునగరములోని కాటకము ప్రబలుచున్నది. రోమునగరంలో కరువుబాధ తొలగిపోవునట్లుగా కట్టుదిట్టము చేయబడును. శత్రువుల విమానదాడినుండి రోమునగరం రక్షింపబడును.

ఇటలీయుద్ధరంగంలో అనేకరాజ్యాల తాలూకు మిత్రసైన్యాలు యుద్ధం చేసినవి. అనేకరాజ్యాల సైన్యాలను అలెగ్జాండరు సేనాని అతి నేర్పుతో నిర్వహించినందుకు నా రెంతయు ప్రశంసనీయుడు. అమెరికను సేనను ఇటలీరంగంలో నడిపించిన జనరలు క్లార్కుగారు చాలా ఉత్తమయోగ్యులు (హర్షధ్వనులు). మనకు గల ప్రశస్తమైన విమానబలముల్లను, మనకు గల బాంబులు వగైరా ఆయుధ విశేషములన్నూ చాలా బలిష్ఠంగా ఉండుటచేత మనము గెల్వాం దితిమి.

శత్రుసేనలు రోమును ఉత్తరంగా పారిపోవుచున్నవి. పారిపోవుచున్న శత్రుసైన్యములను 1½ లక్ష మిత్రసేన వెంటాడి తరుముచున్నది. శత్రుసేనలు పటాపంచలై చిందరవందరగా పారిపోవుచున్నవి.

రోమునగరానికి అమెరికను సేనలున్నూ, ఇతర మిత్రసేనలున్నూ ప్రవేశించగా అచటి ప్రజలు యీ మిత్రసేనలను సంతోషంతో స్వాగతి మొసగిరి.

ఇంతవరకున్నూ 20 వేల మంది శత్రుసైనికులు యుద్ధఖైదీలుగా పట్టుకోబడిరి. ఇంకా చాలమంది ఖైదీలు మన వశము కాగలరు. మనకు ఇటలీరంగములో లభించిన విజయములు విలువను పర్యవసానమును గుణించుటకింకా తరుణము రాలేదు.

రెండవ రంగము

1-వ పేజీ తరువాయి

6 మైళ్ళు పశ్చిమంగా వున్నది. సముద్రతీరానికి కారెంటెనకూ దూరం దాదాపు 5 మైళ్ళు.

మిత్రనౌకలకు జర్మన్ నౌకలకు సంఘర్షణ

జర్మను డి. ఎన్. బి. వార్తా సంస్థ ఇలా ప్రకటిస్తున్నది:

"మిత్రసేనలను ఫ్రెంచికోస్తాపై దించిన నౌకలకు ఇరువైపులా బలీయమైన యుద్ధనౌకల రక్షణవున్నది తూర్పు పార్శ్వాన 6 యుద్ధనౌకలు, 20 డిస్ట్రాయర్లు వున్నవి. పశ్చిమపార్శ్వానకూడా ఇదేమాదిరినౌకాబలంవున్నది. జర్మను మోటారుటార్పెడో నౌకలు మిత్రనౌకలతో తలపడినవి. శత్రునౌకలకే సంఖ్యాబలాధిక్యత వున్నది 'పాగతెర' ఏర్పాటు కారణంగా నష్టాలను పరిశీలించడానికి వీలులేకపోయింది."

'క్రొత్తరంగాలు ఏర్పాటుకావచ్చు'

జర్మను మిలిటరీ విలేఖరి ఓల్బెర్గు ఇలా ప్రకటిస్తున్నాడు:

"మిత్రసేనలు నార్వేన, ఐదవరంగాన్ని ప్రారంభించడానికి కూడా వీలున్నది. యూరోపియనుతీరం సుదీర్ఘమైనది కాబట్టి ఇతర త్రా యుద్ధరంగాలను మిత్రసేనలు ప్రారంభించవచ్చు. ఈగ్రీష్మ ఋతువులో భయంకర యుద్ధాలు జరుగనున్నవన్న మాట. క్రొత్తచోటకూడా మిత్రసేనలు దిగి ఫ్రెంచికోస్తాలో పోరాడుతున్న సేనలతో కలవడానికి యత్నించవచ్చు."

రెండవరంగ ప్రారంభాన్ని గురించి జర్మను విలేఖరి ఓల్బెర్గు ఇలా కూడా తెలియజేస్తున్నాడు:

"సముద్ర మార్గంద్వారా సరఫరాలను అందజేసుకోవడం సులభం కాబట్టి మిత్రసేనలు ఇక్కడ దండయాత్రను ప్రారంభించివుంటవి. బియారిట్జుకు హాంబర్గుకు మధ్యగా మొదటిదెబ్బ తగులుతుందని అనుకున్న విషయమే. మిత్ర దండయాత్ర భూమ్యాకాశ సముద్రమార్గాలను జరుగుతుండాలి. పోర్టుస్మత్, ప్లయిమత్, బ్రిస్టల్, హుల్, లండను ఇదే మిత్రసేనల దండయాత్రకు ప్రధాన ఆశ్రయాలై వుంటవి. దండయాత్రకు అవసరమైన ప్రతి పరికరం అక్కడ చేర్చబడి వుంటుంది.

ఈదండయాత్ర హైకమాండ్ ప్రమత్తతగా వుండగా జరిగిందికాదు ఇలా జరుగుతుందని నాజీ హైకమాండుకు తెలిపిన విషయమే. యూరప్‌పైకి మిత్రరాజ్యాలు తమ పంజాను విసిరినవి. ఏది ఎల్లాగైనప్పటికీ, జర్మనుల రక్షణలు మాత్రం పూర్తి అయినవి యూరప్ తీరాన్ని సమీపించడమంటే మిత్రరాజ్యాలకు ఘోరనరకతుల్యంగావున్నమాట నిజం."

బెర్లిన్ మిలిటరీ ప్రతినిధి ఇలా ప్రకటించినట్లు జర్మను విదేశవార్తాసంస్థ ఉదాహరిస్తున్నది: "6-వ తేదీ మధ్యాహ్నమయేసరికి ఫ్రెంచికోస్తాపై జరుగుతున్నది మిత్రసేనల దండయాత్రేననని స్పష్టపడిపోయింది"

జర్మను మిలిటరీ ప్రతినిధి కెప్టెన్ వెగ్నర్ ఇలా ప్రకటిస్తున్నాడు: "సీన్, పైర్‌నదుల మధ్య కోస్తాభాగంపై మిత్రసేనలు తొలి మట్టడిని ప్రారంభించనని దీని పొడవు 75 మైళ్లు. ఇది ట్రూవిల్ నుంచి ఇసిగ్ని అ భాగంవరకు విస్తరించి వున్నది. ఇది పారిస్‌కు అతి సమీపంలోని సముద్రతీరం. మంచి రాకపోకలసౌకర్యాలు కూడ వున్నవి. అంచేత జర్మనులు మిత్ర దండయాత్ర ప్రతిఘటనకు ఇక్కడ విపుల సన్నాహాలను జరుపుతున్నారు. గట్టిచోటనే ముందు దెబ్బకొట్టాలని మిత్రరాజ్యాలు ఉద్దేశించి ఈ దండయాత్రను ఇక్కడ ఉపక్రమించినవి."

పురోగమనం

ఉత్తర ఫ్రాన్సు తీరంలో తీవ్ర పోరాటం ఏర్పాటు చేసుకున్న మిత్రసేనలు ముందుకు దూసుకు పోతున్నవని ఫ్యూహవేక్షణ నౌకాలోలవల్ల స్పష్టపడుతున్నది.

ఫ్రెంచికోస్తాలో దిగిన మిత్రసేనలు కాలూని నిలకడమే కాకుండా లోపలికి చొచ్చుకు పోగలుగుతున్నవి

జర్మను శిరంగిదళాలు ఎడతెరిపి లేకుండా అగ్ని వర్షాన్ని కురిపిస్తున్నప్పటికీ అదనపు మిత్రదళాలు విధీ విరామం లేకుండా దిగుతున్నవని వార్త.

శత్రువుకు విమానబలం కూర్పాయం?

మిత్రసేనాధిపతి అడ్మిరల్ బెర్ట్రామ్ రామ్సే రెండవరంగ ప్రారంభాన్ని గురించి ఇలా ప్రకటిస్తున్నాడు: "శత్రువుకు ఎన్ని దండయాత్రా నౌకలు పరచినప్పటికీ జర్మనులకు పర్యవేక్షణ విమానాలు వున్నట్లులేదు. మన పారాషూట్ దళాలు దిగినప్పుడు మన ఉనికి నాజీలు కనిపెట్టలేక పోయారు. వారికలు చెక్కుచెదరకుండ సేనను, సామగ్రిని దింపగలిగినవి. ఒకటి రెండు సార్లు మాత్రమే వారికొద్దిపాటి కలిగింది. మా దళాలు తిరిగి వచ్చినవి కాని, వాటికి తగిలి చేయగలిగినదేమీ లేదు."

రోమ్ నగరం

రోమ్ నగరం ఆ పేరుగల రాష్ట్రానికి రాజధాని. ఇది ఇటలీ రాజ్యానికి రాజధాని. ఇది టైబర్ నదీతీరాన వున్నది. ఇది సముద్రతీరానికి 15 మైళ్ళ దూరంలో వున్నది. ఇది ఇటలీలో అతి పెద్ద నగరం. ఇది ఇటలీ రాజ్యానికి రాజధాని

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

పిఠాపురం: ఉత్తర నిజాంజిల్లా వ్యవసాయాభివృద్ధి పరపతిసంఘం ప్రత్యేక సభ జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతను మే 31 వ తేదీన ఇచట జరిగింది. వ్యవసాయాన్ని నవీనపద్ధతులపై సాగించు విషయంలో రైతాంగం వుత్సాహం చూపడం లేదనీ, వ్యవసాయశాఖ, పరపతిసంఘముల సహాయంద్వారా రైతులు కృషిచేసిన గతసంవత్సరం గాలివానవల్ల కలిగిన నష్టాన్ని పూడ్చవచ్చుననియు కలెక్టరుగారు చెప్పినారు. అగ్రికల్చరల్ డిమాన్స్ట్రేటరు శ్రీ కె. పంకటరత్నం గారు ప్రసంగించుచూ ప్రభుత్వంవారు ఇంతవరకు విత్తనాల నిమిత్తం 8,0.0 బస్తాల ధాన్యం ఇచ్చినారని, ఇంకా 10,000 బస్తాలు వస్తాయనీ చెప్పి దీనరైతాంగానికి వుచితంగా యెరువుల, విత్తనాలు సప్లయిచేయుటకు ఏర్పాట్లు చేయబడుననీ చెప్పెనని బస్తా విత్తనాలు 3 ఎకరాలకు వస్తుందన్నారు 10 రూపాయిలు వస్తువెల్లించెవారు ప్రత్యేకాభిమానంతో 25 రూపాయలకు లోగా కిస్తువెల్లించెవారు దీనరైతులుగా పరిగణింప బడుదురని చెప్పారు.

అనకాపల్లి:—శారదా గ్రంథాలయ భవనంలో గీతా బోధనాతరగతుల ప్రారంభోత్సవం జూను 1 వ తేదీన రాష్ట్రపు పెండుపూడి పేర్రాజు పంతులుగారి అధ్యక్షతను జరిగింది. గొబ్బూరు వెంకటానందరాఘవరావు, పేపేట వెంకటసోమయాజి శాస్త్రిగారు గీతా ప్రాశస్త్యం గురించి వుపన్యసించిరి.

ఇంజరం: ఆంధ్ర యువజన మండలి ఉపాధ్యక్షులగు అల్లంరాజు వెంకటవిజయగోపాలరావుగారు గత 30 వ తేదీ రాత్రి మరణించిరి.

కోడితాడివద్ద: ఆంధ్రరత్న దర్శిరాల గోపాలకృష్ణయ్యగారి జయంత్యుత్సవములు వేదాంతం లక్ష్మీకాంతకవిగారి అధ్యక్షతను జరిగినవి. మల్లెల శ్రీరామమూర్తి, చింతమనేని భావయ్యచౌదరి, మతుకుమల్లి వెంకటలక్ష్మీవరసింహారావు, భట్టిప్రోలు సూర్యప్రకాశరావు ప్రభృతులు ఆంధ్రరత్న ఆశయాల గురించి ప్రసంగించిన పిదప సంకర సుదర్శనంగారి అభినందనాలతో సభ ముగిసింది.

తుంగభద్ర ప్రాజెక్టు

బళ్లారిజిల్లాబోర్డుకు ప్రభుత్వ సమాధానము

బళ్లారి, జూన్ 6:

నిన్న బళ్లారిజిల్లాబోర్డు సమావేశము, నాగిన గౌడుగారి అధ్యక్షతను ఇచ్చట జరిగెను.

నడేకోట సభ్యులగు జటంగిరాజుగారి మరణమునకు సంతాప తీర్మానము కావింపబడెను. ప్రభుత్వమువారు బడ్జెటులో నున్న రూ 13,020 ఆదాయమును కొట్టివేయరాదని కావించిన సూచన సంచలనమును, ప్రజావిరోధములు వచ్చుచున్నందును, సదరు ఆదాయమును లెక్కలలో నుంచవలెనని తీర్మానింపబడెను.

హోస్పేట వ్యాయామశాలకు రూ 50, హింసాస్థానము స్కౌటుదళమునకు రూ 100 విరాళములు మంజూరయ్యెను. లోగడ బోర్డువారు తుంగభద్రప్రాజెక్టును వదలి, పోలవరం ప్రాజెక్టును, జైపూరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమును ప్రభుత్వమువారు ప్రారంభించుచున్నారని ఆరోపించు మా కావించిన తీర్మానము పట్టుకొనదగినదనియు, ప్రభుత్వమువారు తుంగభద్రప్రాజెక్టు విషయమై తగుశ్రద్ధగైకొనుచు సాధ్యమైనంత త్వరలో దానిని ముగింపనున్నారనియు, ప్రభుత్వమునుండి వచ్చిన మెమోరాండం చదువబడెను

చేనేత పారిశ్రామిక సంఘం

కార్యవర్గ సమావేశం తీర్మానాలు

బెజవాడ, జూన్ 6:

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యవర్గ సమావేశము నిన్న శ్రీ వెలిగేటి రామయ్యగారి భవనములో సంఘాధ్యక్షులైన శ్రీ దామర్ల రమాకాంతరావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు గుంటూరు, కృష్ణ, పశ్చిమ, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలనుండి కార్యవర్గ సభ్యులును, ప్రత్యేక ఆహ్వానమువిూద వివిధ జిల్లాల నుండి చేనేత ప్రముఖులును హాజరైరి. కేంద్రప్రభుత్వమువారు యేర్పాటు చేయదలచిన అఖిలభారత చేనేత పరిశ్రమబోర్డు నిర్మాణమునకు సంబంధించిన ప్రభుత్వమువారి చిత్తుసూచనలను గురించి చర్చించిరి. కేంద్రప్రభుత్వమువారు వివరించిన చేనేత పరిశ్రమబోర్డు విధులను అంగీకరించుచూ, యీ దిగువ సూచనలను చేసిరి. యుద్ధకాలములోనేగాక యుద్ధానంతరమునకూడా ఈ బోర్డు వుండవలెను. మద్రాసు రాష్ట్రము చేనేత పరిశ్రమకు ప్రముఖ స్థానము కాబట్టి యీ బోర్డు కార్యస్థానమును మద్రాసులోనే యేర్పాటు చేయవలెను. యీ బోర్డుకు అధ్యక్షులుగా చేనేతపరిశ్రమ ప్రతినిధియే వుండవలెను. ఈ బోర్డుకు అవసరమైన ఖర్చుల క్రింద నిధిని కేంద్ర ప్రభుత్వమువారు యేర్పాటు చేయవలెను. ఈ బోర్డుయొక్క నిధులలో ప్రధానమైనది చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించుట భారతదేశ వినియోగమునకుగాను అవసరమైన బట్ట ఉత్పత్తిని మిల్లులు చేతిమగ్గముల మధ్య పంచుటను గురించి ప్రభుత్వమువారికి సలహా నొసంగవలెను. ఆయారాష్ట్రములకు అవసరమైన నూలు, రంగులు, రసాయనముల యొక్క కోటాలను ప్రత్యేకించుట. ఇతరదేశములకు యెగుమతి కావలసిన చేనేత వస్త్రముల కోటాలను నిర్ణయించుట చేనేత పరిశ్రమాభివృద్ధికై కేంద్రప్రభుత్వమువారు యిస్తున్న గ్రాంటును ఆయారాష్ట్ర ప్రభుత్వములు యేయే ప్రణాళికల మీద వినియోగపరచవలెనో సలహాలు నొసంగుచుండవలెను. ఈ బోర్డులో చేనేత పారిశ్రామికులకు మూడింట రెండువంతుల ప్రాతినిధ్యం వుండవలెను. చేనేత పరిశ్రమ ప్రతినిధులను ఆయారాష్ట్రములలో పున్న చేనేత పారిశ్రామిక సంఘాలను సంప్రదించి యేర్పాటు చేయవలెను. మద్రాసు రాష్ట్రము చేనేత పరిశ్రమకు ప్రముఖ స్థానము కాబట్టి చేనేత పారిశ్రామికులకు ప్రత్యేకింపబడిన స్థానములలో (1/5) వ వంతు యీ రాష్ట్రమునకు ప్రత్యేకించవలెను. ఈ బోర్డులో మిల్లులకు ఒక్క స్థానము ప్రత్యేకించవలెను.

ఈ సంఘాధ్యక్షులుగావుండిన శ్రీ దామర్ల రమాకాంతరావుగారి సేవను కొనియాడి, తిరిగి వారినే 1944-45 సంవత్సరమునకు అధ్యక్షులుగా నెన్నుకొనుచూ తీర్మానించిరి.

తూర్పుగోదావరిజిల్లా మండపేటలో జరుగనున్న ద్వితీయ చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల మహాసభను ప్రారంభించుటకు మద్రాసు గవర్నరుగారి సలహాదారులైన శ్రీ కొంతి రామమూర్తిగారిని, ఆ సందర్భములో యేర్పాటుచేయబడనున్న వస్త్ర ప్రదర్శనమును ప్రారంభించుటకు కోయంబత్తూరు వాస్తవ్యులు, చేనేత ప్రముఖులైన శ్రీ వి ఈశ్వరన్ చెట్టిగారిని ఆహ్వానించుటకు తీర్మానించిరి. పతాకోత్సవము జరుపుటకుగాను పెనమ వాస్తవ్యులును, చేనేత పరిశ్రమ నాయకులు నైన శ్రీ భట్టా కుమారస్వామిగారిని ఆహ్వానించుటకు తీర్మానించిరి.

స్థానిక సంస్థలు

తిరుపతి: స్థానిక పురపాలక సంఘం సాధారణ సమావేశం కె. మౌద్. అబ్దుల్ మజీద్‌గారి అధ్యక్షతను జరిగింది. ముకిలి నీరు కాలువల నిర్మాణ కార్యమును ప్రారంభించుటకు తీర్మానించిరి. క్రిందటి సమావేశంలో ఈ పనిని ప్రస్తుతం నిలుపుదల చేయుటకు తీర్మానించిరి. కాని ఇంజనీరుగారి సలహా ననుసరించి ఆ తీర్మానము ఉపసంహరింపబడెను.

కడప:—గైకైక్కేను రావు సాహెబు శేషయ్యశెట్టిగారి అధ్యక్షతను పురపాలక సంఘం సమావేశమై నీటి సప్లయి అభివృద్ధి స్కీము గూర్చి ప్రభుత్వమువారు పంపిన ఉత్తరములకుగూర్చి చర్చించెను. పట్టణ దక్షిణ భాగం కొంచెం మెరకగా వున్నందున ప్రస్తుతం రిజర్వాయరునుండి ఆ ప్రాంతానికి నీరు సరిగ్గా సప్లయికావడంలేదనీ ఆ ప్రాంతాల మరియొక రిజర్వాయరును నిర్మించి, పైపులైనును కొత్తగా వేసినగాని నీటి సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాదనీ కమీషనరుగారు చెప్పిరి. ఇందుకు 2,09,000 రూపాయిలు కావాలనీ, ఈ మొత్తంలో సగం ఉచితంగాను సగం అప్పుగానూ ప్రభుత్వంవారు ఇస్తేగాని పని సాగదనీ, ఆ ప్రకారం ప్రభుత్వంవారు మంజూరు చేయాలని కోరుతూ తీర్మానించబడింది.

స్థానిక వార్తలు

సిగరెట్ల ధరలు

మదరాసు, జూన్ 6:

మదరాసు ప్రభుత్వంవారు వస్తుదాపకం, అధికలాభాల నివారణచట్టం ప్రకారం సిగరెట్ల గరిష్టధరలను నిర్ణయించియుండిరి. రాష్ట్ర ప్రభుత్వానికి పొగాకుపన్ను చెల్లించవలసియుండినపుడు ఆపన్నుమాత్రం చేర్చి విక్రయించుట యివివరకు అనుమతించబడెను. రాష్ట్రపు పొగాకుపన్ను 1944 ఏప్రెలు 1 నుండి రద్దుచేయబడినకనుక యిపుడు యీ రాష్ట్రపు వర్తకులు ప్రభుత్వంవారు నిర్ణయించిన ధరలకే విక్రయించాలి కాని ఎక్కువకు విక్రయించరాదు

వస్త్ర విక్రయానికి గుత్తదారులను నియమించుట

చెన్నరాష్ట్రమునందు వస్త్రములను తెప్పించి విక్రయించు యేర్పాటులను సరిచూచుటకు వివిధ ప్రాంతాలందు ప్రత్యేక వ్యక్తులను నియమించుటకు ప్రభుత్వంవారు తలపెట్టిరని తెలియుచున్నది. ఇందువలన విక్రయాధికారమునందు కొందరికి గుత్త అధికారములు యిచ్చినట్లగుననియు, ప్రభుత్వంవారట్లు చేయరాదనియు ద. ఇ, వాణిజ్య సంఘంవారు తెలిపిరి. ఒకవేళ నియమింపవలసివచ్చినను వాణిజ్యసంఘములను సంప్రదించి నియమింపగోరిరి. ప్రభుత్వంవారు నియమింపదలచిన వారు బొంబాయినుండి మదరాసునకు వచ్చు సరకు అందుకొని అది విక్రేతలకు అందజేయుదురని తెలియుచున్నది.

ఆంధ్ర చేంబరు నిరసనము

ప్రభుత్వంవారి అధికారంలో నున్న 12 మిల్లులయందు తయారగు వస్త్రముల పంపక విధానం చర్చించుటకు బొంబాయిలోని టెక్స్టైలు కమిషనరు వద్దకు వచ్చునపుడు రాష్ట్ర ప్రభుత్వప్రతినిధులు తమ వర్తకులను గూడ వెంట తేవలెనని సూచింపబడెనట అట్లా ఏ కొద్దిమంది ద్వారానో విక్రయం చేయకుండా యివివరకు మంచి వ్యాపారానికి పేరుబడినవారి కిచ్చి వారి ద్వారా బి తరగతి విక్రేతలకు, చిల్లర వర్తకులకు యిప్పించవలెనని ఆంధ్ర వాణిజ్య సంఘంవారు సూచించిరి.

హైకోర్టు జడ్జీలు

న్యా॥ సి. ఎస్. కుప్పస్వామయ్యరు, న్యా॥ సుబుద్దీనుగార్లు మదరాసు హైకోర్టు ఆడిషనలు జడ్జీలుగ జులయి 16 నుండి యింకో ఏడాదివరకు నియమింపబడిరి.

బర్మారంగంలో విలేఖరులు!

ఈ యుద్ధంలో భారతీయ జర్నలిస్టులు కూడా తమ విదేశీయ సహచరులవలె గొప్పగా యుద్ధ విలేఖరులై, యుద్ధరంగ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఐతే, ఇందులోని ఆంతర్యం బి. జి. హార్నిమన్ గారికి తెలిసినట్లు మరెవరికీ తెలియదు. ఇదిగో ఆయన వ్రాసింది, నమ్ము, నమ్మకపో:

మిట్కినారంగంవార్తలను కొలంబోలోని ఆగ్నేయ ఆసియా కమాండ్ కార్యాలయం నుంచే శామ్‌జాకెట్ తెలియజేస్తున్నాడు. యుద్ధరంగంనుంచి ఈ కార్యాలయానికి కొలది వేల మైళ్ల దూరంమాత్రమే గలదు. యుద్ధవార్తలపై అధికార్ల ఆత్యల్పమైన కంట్రోల్ విధానానికి ఇదే నిదర్శనం:

ఇదే విధమైన విప్లవకరమగు వంధ్యనను సరించి శామ్‌జాకెట్ భారతప్రత్యామ్నాయం ఫ్రాంక్ మొరేస్ బోరిబందర్‌లోగల "ఏర్ కండిషన్ రేబిన్" లో నుంచి కొహిమా యుద్ధరంగంలోని ధీకరదృశ్యాలను వర్ణిస్తూవుంటాడు. వీళ్ళందరినీ మించినవాడు కరాచా. ఇండియా క్రికెట్‌క్లబ్ (బొంబాయి) లో నృత్యం జరిగే మందిరంలోనుంచే 'రెండవ రంగం' వార్తలను గురించి వ్రాసి పంపుతాడు. కెప్టెన్ ఈతడికి కాప్ (సంగతులు) సప్లయిచేసేవాడు.

శాంబ్లాకెట్ భారతప్రత్యామ్నాయం ఫ్రాంక్ మొరేస్ కాడు. మన సుప్రసిద్ధ వార్తాసంస్థ మిలిటరీ విలేఖరి డి. మంకేకర్. కొహిమాలో జిల్లా కమీషనర్ బంగళాలోపల జరిగిన 20 రోజుల పోరును కండ్లకు కట్టినట్లు వివరించాడు. వార్తలు పంపింది లిండ్ బర్గ్ పీఢి, కలకత్తానుంచి. వినడమే విశ్వసించడం!

'డాన్'

మదరాసు రేడియో

జూన్ 8 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.0 చూడామణి. 8.30 బాలకృష్ణపిళ్లై (వీణెలు) మ॥ 1.0 ఇ, నాగరాజు. 2.10 బాలకృష్ణపిళ్లై. 3.0 పారుపల్లి సత్యనారాయణ. 4.30 ఇ.నాగరాజు. 5.30 అనంతలక్ష్మి నాగరాజను. 8.30 శ్రోతల విన్నపం, 8.45 సాహిత్యప్రాధాన్యం. 10.0 అనంతలక్ష్మి.

మదరాసు 2. (మీ 49.30) ఉ. 7.30 నుండి 6-1 5 వరకు మదరాసు 1 లో వలె. 7.0 యుద్ధవిమర్శ. 7.10 గ్రామస్థులకు 9-20 పాడువల్లి సత్యనారాయణగారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 7:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్కుకొస్తా గిడ్డంగులు) ప్రొత్తరకం పెషినోవస్సు డిలా ఆపీసువెల 68 3-0: 69-8-0 వేరుసెనగ మూవె (ఇంగ్లీషు కాండి 500 పౌండ్లు) 1 కి చెక్కుదరకం స్థానులేదు. ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహ 161-0-0 162-0-0 పెంకాయమూవె 38 పౌండ్లగడ్డ 1 కి 17-10-9 కొల్ప రికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరదాచెరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 540 పౌండ్లగంది 11 వ రకం 204-0-0

బంగారు, వెండి: నవరసు 1 కి (ఎల్లరధర) 51-0-0 పెట్టాబంగారు తుం 73-12-0: నీమవెండి తుంము 100 కి (రెడి) 134 0-0: తుంవెండి 1 కి 1-5-6.

సేల్స్‌టాక్సు. ప్రత్యేకం.

మదరాసు నూలుధరలు: మదరమిల్లులు

నెం. 20 కోరా 10 పౌ॥		14-12-0.
నెం. 12½ అర్. టి.	..	11-9-0.
నెం. 20½ కంబోడియా	..	14-3-0.
నెం. 40 కాపువేడు	..	21-0-0.
నెం. 40 సాదుదుంబర	..	21-0-0.
నెం. 60 కాన్వినర్	5-పా	21-0-0.
నెం. 80 ఇతర రకాలు	..	29-3-0.
నెం. 100 పమిషీన్	..	39-14-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 6:

న్యూయార్కు ప్రత్తి: జులై 21.08/21.09 అక్టోబరు 20.47/20.47: డిసెంబరు 20.21 20.24 జనవరి 20.17/20.17 మార్చి 19.96/19.98 మే 19.77/19.79 మిడ్లింగ్ హూజరు 22 03

జూలై	(గరిష్టధర)	20-10
	(కనిష్టధర)	20-83

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.85
నిన్న ..	20.90
నేటి ముగింపు వెల	21.08
నిన్న ..	21.05

బొంబాయి ధరలు

బొంబాయి, జూన్ 7:

అరిలా ప్రత్తి	నిన్నపాయంత్రం	నేటిమధ్యాహ్నం
జూలై	422 4	
సెప్టెంబరు	434-12	
సెంటి హూజరు	132-0	132-2
.. పెటిల్మెంటులువాడా	131-10 0	131-2
బంగారు హూజరు	73-6 0	73-17
.. పెటిల్మెంటులువాడా	73-5-0	73-16
నవరసు	51-0	50-11

ఇది ప్రాస్పెక్టస్ కాదు.

"దేశరక్షణ నిబంధన 94-ఎ క్రింద షేర్లు జారీచేయుటకు కేంద్రప్రభుత్వమువారి యంగీకారము పొందడమైనది. అట్లు యీ అంగీకారము నిచ్చినందువలన ఏ ప్రణాళికయొక్క ఆర్థికసౌష్ఠవమునుగురించిగాని వానిని గురించి తెలుపు ప్రకటనలయొక్కయు, అభిప్రాయములయొక్కయు యదార్థతలను గురించిగాని ఇండియాప్రభుత్వమువారు యెట్టిబాధ్యతను వహించరని ముఖ్యముగా గమనించవలసియున్నది."

ది భారత లక్ష్మీ బ్యాంక్, లిమిటెడ్.

(స్థాపితము: 1929)

బ్రాంచీలు:-గుడివాడ, నరసాపురం.

అధికారము పొందబడిన మూలధనం	.....	రు 10,00,000
జారీచేయబడిన మూలధనం	....	,, 7,50,000
చందావేయబడిన మూలధనం	....	,, 1,17,900
చెల్లింపబడిన మూలధనం (ముందుగా చెల్లించబడిన మొత్తములతో సహా)	.....	,, 1,00,925

6500 అదనపుసాధారణవాటాల జారీచేయుటగురించి

ప్రస్తుతం జారీచేయబడుచున్న 6,500 వాటాలలో 3,000 వాటాలమీద రు. 100/-లు పూర్తిగా వసూలుచేయబడును. మిగతా 3,500 ల వాటాలమీద ప్రస్తుతము రు. 50/-లు మాత్రమే వసూలుచేయబడును. వివరములకు మాకు వ్రాసిన బడయగలరు. షేరులిస్టు ది 15-6-44 గాని అంతకుముందుగాగాని ముగింపబడును.

ఈ బ్యాంకు 1929 సం॥ములో డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులు గారిచే స్థాపింపబడి దినదినాభివృద్ధి చెందుచున్నది.

శ్రీ రాజా సర్ రావుస్వేతచలపతిరామకృష్ణ రంగారావుబహద్దరు కె. సి. ఐ. ఇ. బొబ్బిలిరాజావారు మా బ్యాంకుకు డైరక్టరుగానుండి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడుటకు అంగీకరించిరని తెలియజేయుటకు ఎంతయు సంతసించుచున్నాము.

ఉద్దేశ్యములు

ఇట్లు మూలధనం పెంపుచేయుటవలన కనీసం రు. 5,75,000/-ల చెల్లించబడిన మూలధనం సేకరించి యీ బ్యాంకును రిజర్వుబ్యాంకుయొక్క షెడ్యూలులో చేర్పించుకొనుటకు అర్హత సంపాదించవలెననియూ, తద్వారా బ్యాంకుయొక్క వ్యాపారము బాహుళ్యపరచవచ్చుననియూ డైరెక్టర్లు అభిప్రాయపడి యీ వుద్యమమునకు పూనుకొనిరి.

బందరు, 5-6-44.

బందరు

డివిడెండు

1943 సం॥మునకు నూటికి రూ. 5/-ల చొప్పున ఆదాయపుపన్ను లేకుండా డివిడెండు పంచిపెట్టబడెను.

డైరెక్టర్ల అర్హత

రు. 1000/-లకు తక్కువగాని చెల్లింపబడిన విలువగల వాటాలను తనపేర రిజిస్టరుకాబడిన ప్రతి వాటాదారు డైరెక్టరు పదవికి అర్హులైయుందురు.

బ్రోకరేజి

అధికారము పొందబడిన ఏజంట్లకు బ్రోకరేజి యివ్వబడును. షరతులకు వ్రాసిన బడయగలరు. యిందుకు సంబంధించిన యితర వివరములకుమాకు వ్రాసిన బడయగలరు. షేరు దరఖాస్తుఫారములు, ఇండియన్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలలోను, మా బ్రాంచీలలోను దొరకును.

డైరెక్టర్లు

శ్రీ రాజా సర్ రావుస్వేతచలపతి రామకృష్ణ రంగారావు బహద్దర్, కె. సి. ఐ. ఇ., బొబ్బిలిరాజావారు.

శ్రీ మోటమర్రి లక్ష్మీనారాయణ పాహుకారు, బ్యాంకరు అండ్ మర్చెంటు, బందరు.

శ్రీ మిద్దె మునిస్వామినాయుడు, బందరు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఎం. ఎల్. ఎ., బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరుజిల్లా.

శ్రీ పొట్లూరి స్వామిబాబు, నరసన్నపేట, విశాఖపట్నంజిల్లా.

శ్రీ పిళ్లారిశెట్టి వెంకటసుబ్బారావునాయుడు, బందరు.

శ్రీ కె. వి. శ్రీనివాసన్, బందరు.

శ్రీ రాజా కందుకూరి సూర్యప్రకాశ భూషణరావు, అడ్వొకేటు, నరసాపురం.

శ్రీ భోగరాజు వేంకటరత్నం.

భోగరాజు వేంకటరత్నం, శెక్రటరి.

వాటాల దరఖాస్తు నమూనా.

అయ్యా,

భారత లక్ష్మీబ్యాంకు, లిమిటెడ్, మచిలీపట్నంలో విలువగల రు 100 లు విలువగల వాటాలను /* రు 100 లు విలువగల వాటాలలో ప్రస్తుతము రు 50 లు మాత్రం చెల్లించవలసిన వాటాలను దయచేసి నా కొసంగుడు. నేను యీరోజున వారికి దరఖాస్తుచేసిన ప్రతి ఒక్క వాటాక్రింద రు 25 లు చొప్పునను ప్రవేశ రుసుముక్రింద రు లు చెరసి రు చెల్లించియున్నాను.

నేను దరఖాస్తుచేసిన వాటాలమీద ఈ దిగువవిధముగా పైకము చెల్లించగలవాడను.

1. రు 100 లు విలువగల వాటాలమీద అల్లాటుచేయబడిన తేదీనుంచి వాయిదాలవారీగా మిగతా రు 75 లు నెల ఒకటికి వాటా ఒకటి రు. 25 చొప్పున మూడునెలలలో కట్టగలవాడను.

2. రు 100 లు విలువగలిగి ప్రస్తుతము రు 50 లు వసూలుచేయబడు వాటాలమీద అల్లాటు చేయబడిన తేదీనుంచి ఒకనెల లోపుగా మిగతా రు 25 లు చెల్లించగలవాడను.

నేను కోరిన వాటాలన్నియుగాని, లేక మీ డైరెక్టర్లు నాకివ్వ తీర్మానించిన (తక్కువ) వాటాలనుగాని అంగీకరించుటకు, బస్తుకొనుచున్నాను. వాయిదామొత్తములను నిర్ణీతకాలములో చెల్లించుటకును, కంపెనీయొక్క (ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్) నిబంధనలకు బద్ధుడనగుటకును సమ్మతించుచున్నాను.

స్థలం }
తేదీ }

దరఖాస్తుదారుని సంతకం.

పేరు (పూర్తిగ)
తండ్రి లేక భర్త పేరు. వృత్తి, వర్ణము.
చిరునామా.
మామూలు సంతకం.

నోటు:—(1) అడ్వాన్సు వాయిదాలు అంగీకరింపబడును. వాటిమీద సంవత్సరానికి నూటికి 3½ చొప్పున వడ్డీ యివ్వబడును. గుజిస్తు వాయిదాలమీద నూటికి సంవత్సరానికి రు 5 చొప్పున వడ్డీ వసూలుచేయబడును.
(2) 10 షేర్లకు మించి దరఖాస్తుచేయువారు ప్రవేశరుసుముక్రింద రు 10 లు మాత్రము కట్టిన చాలును.
* అనవసరమైన మాటలను కొట్టివేయుడు.

కళాక్షేత్ర

(శ్రీమతి రుక్మిణీదేవి నిర్వహణము క్రింద)

సంగీత శిరోమణి కోర్సు

(మద్రాసు యూనివర్సిటీ)

జనవరిలో అప్రూవ్‌డ్‌గా మొదటి సంస్థ.

ప్రిన్సిపాల్: సంగీత కళానిధి

మైసూర్ కే. వరదాచారియర్

ఈయేడు నేర్పునవి: గాత్రము అండ్ వీణేలు.

మొదటిటెరం ప్రారంభము 1944 జూలై 3 తరగతులు: కచేరి, గాత్ర సంగీతము, జంట్రగాత్రము, థియరీ అండ్ థియరీ, మెలోడీలు లలో మాస్టరు కోర్సులు.

ఆకర్షణీయమైన పరిసర వాతావరణము. సౌకర్యాలు గల హాస్టల్ సౌకర్యాలుంటే జనెరల్ తెలుసుకోవలెనని కోరువారు అడుగుకోండి.

వసతి ఏర్పాట్లుండు రానుపోను వసతులు.

వివరములకు: 8 అణాలకో దిగువ అడ్రసుకు వ్రాసి తెలుసుకొన వచ్చును.

మేనేజరు, కళాక్షేత్ర,

అడయార్, మద్రాసు.

నెరసిన వెంట్రుకలకు పరమౌషధము

KALA TEL (Regd.)

కాలా తేల్ (రిజిస్టర్డు)

భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది, తెల్ల వెంట్రుకలను సరిచేయగల పుష్కలమైన ఔషధము. క్రమంగా వాడితే కుమ్మళ్ళనుంచీ నల్లని క్రొత్త వెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలనంతా చేస్తుంది. సీసా 1-కి రు. 2-0-0 మాత్రమే. పోస్టేజి వేరు. వత్తకు అందరివద్దను కెమిస్టులవద్దను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్స్, సుత్తార్‌మండీ. లాహోర్.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దయీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుపంపుటకు రు1/12/- పంపిన ఫలితం కెలలవారికి రు 2.

పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.



మలేరిడాల్

మలేరియా, తలనొప్పి, జ్వరము, సాధారణ వ్యాధి నివారణ చేయును.

2,27,100,500,1000 బిళ్లల ప్యాకింగులలో కెమిస్టులందరివద్ద దొరుకును.

Want Blossom-White Teeth?

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS.

THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 బొంబాయి. పో. బా. 1212 మద్రాసు.

ట్యూబు 1-కి రు 1/-చంతున అన్నిస్టోర్లలో దొరకును.

రాజా స్నో

మొటిమలను పోగొట్టి అందము నిచ్చును

వెల రు. 1-4-0.

రాజా స్నో హెయిర్ ఆయిల్

సీసా ఖరీదు రు. 2/-

శ్రీ ఉదయ భారతీ గురుకులం

సత్యనారాయణపురం : : బెజవాడ.

15-6-44 నుండి ప్రారంభం. భోజన, భోజనం, కడుగు, పోషణ బాధ్యతలు కలిగి ఉండును. కాని బాలికే ఉన్నవి. వత్తిరా ప్రిన్సిపాలు వ్రాయుండి.

బోధ 5 ఇంటిరుకుల లోపు బోధ ఇంటి గా కుదుర్చబడు చున్నది. వాపు మిసలను. వైద్యులు తిత్వాలు సారము. ఖంగేల్లి రాజాగారు, ప్రధాన వైద్యాయము, నివసపోలు, పి॥ గోదావరి.

నవయౌవనము

ధాతుపుష్టికి, శుక్రవృద్ధికి రమణవిలాసిని

యుక్తవయస్సునందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు. ఏలూరు:—రాజన్ మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:—బాంబే డ్రగ్ కంపెని. తాడేపల్లిగూడెం:—నేషన్ వాచ్‌కో, పాలకొల్లు. లక్కవరం:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్లిలవారు. తిరుపతి:—త్రివేణి మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్. ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3 నెలలకు సం॥ నకు 2%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 30-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్, కార్యదర్శి.

రూ. 1,000 లు పందెం

అద్భుత పరిశోధన

మ్యాజిక్ రింగ్

ఈ వుంగరము మ్యాజిక్ మెస్మరిజం శక్తితో తయారుచేయబడ్డది. దీన్ని ధరించిన వారికి అపజయమనేదేదీ లేదు. అన్ని ఆపత్తుల నుండి అది కాపాడుతుంది. మనుష్యులు వశమవుతారు. ప్రేమ, న్యాయ్యం, ఉద్యోగములలో జయం కలుగుతుంది. ఇది అంతర్జాతీయంగా పనిచేస్తుంది. మొదటిరాత్రిలోనే యీ వుంగరంయొక్క ప్రభావం వల్లకి అవుతుంది. ఖరీదు రు 1-15

ప్యాకింగు పోస్టేజియోస్తా) 0 13-0

3 వుంగరాలు రు 5/- 12 వుంగరాలు రు 18/

గుణం లేకపోతే ఖరీదు వాపసు

4 (2-57)

MOHANI BHANDAR

P. B. 233, LAHORE.

మూత్రవ్యాధి

ఒకరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరును చూచిన రెండేండ్ల క్రితం నాకు చాలకాలం అమితబాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నా లక్షణాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయాబెటిస్ నిరోధ్ న్యూఫౌండ్ రేడియోలో విని వెంటనే ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయాబెటిస్‌వల్ల యిప్పుడు మంచి ఆరోగ్యం చేకూరింది. ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడటం లేదు."(సం.) ఎఫ్. మిచెల్.

రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడిచూడండి. దాని మహత్తుకు ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దమందుల దుకాణంలోను కెమిస్టువద్దను దొరుకుతుంది. బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రసుకు వ్రాసి వీ. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టేజి ఉచితము.

DIAMELLIN, P. B. No. 55, Delhi.

(కోరినవారికి పూర్తి వివరాలు పంపుతాము)

సోల్ ఏజంట్లు:

అప్పా అండ్ కో., చైనాబజారు, మద్రాసు.

ఉచితము

గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచిన చో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మేలుకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇవి హాని చేయవు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.

3 (2-69)

AMERICAN MAGIC HOUSE, (A. P.) Halqa No. 22, Amritsar.

ఇండియా - బ్రిటన్ ఆర్థిక ఒడంబడిక

కీన్సుకు బిర్లా జవాబు

బొంబాయి, జూన్ 5:

యుద్ధానంతర భారతదేశ ఆర్థిక పునర్నిర్మాణ ప్రణాళికను తయారు చేసిన వర్తక ప్రముఖులలో నొకరగు జి. డి. బిర్లా గారు యీక్రింది ప్రకటన గావించిరి:—

ఇండియాకు-బ్రిటనకు మధ్య నున్న ఋణగ్రస్త వ్యవహార సంబంధములను గూర్చి ఇంగ్లాండులోని సుప్రసిద్ధార్థిక శాస్త్రవేత్త యగు కీన్స్ ప్రభువు ఇటీవల చెప్పిన సలహాలు చాలా ఘోరంగా ఉన్నాయి.

భారతదేశ ప్రభుత్వము పట్ల బ్రిటను కొంత ఋణమును చేసియున్నది. ఈఋణమును ఇండియాకు బ్రిటను తిరిగి తీర్చవలసిన నిమిత్తం లేకుండానే, బాకీని ఎత్తివేయవలసి యుత్తమం అని కీన్సుప్రభువు సలహా యిచ్చాడు. ఇంగ్లాండులోని ఆ గ్లదేశాభిమానులుకూడా యీరీతిగా భారతదేశమున కీయవలసిన బాకీ ఎగబెట్టుట అపచారమని అంగీకరింపకమానరు.

బ్రిటిషువారు చైనామీద ఒప్పుడు దండయాత్ర సాగించారు. సింహళం, జావా, మలయా దీవులను జయించుటకు యుద్ధాలు చేశారు. నేపాళ రాజ్యం మీదకు యుద్ధ యాత్ర సాగించారు. ఈ యుద్ధ యాత్రలకైన ఖర్చు యావత్తూ భారతదేశ ప్రభుత్వం భరించవలసినదన్నారు. ఇందుకొరకై భారతదేశ ప్రభుత్వం చేసిన ఋణాలు అనేకం ఉన్నాయి. ఇంగ్లాండులో అప్పుచేసి తెచ్చిన మొత్తాలు కూడా ఉన్నాయి. ఈ అనవసరమైన ఋణభారం ఇండియాకు లేకపోతే, భారతదేశం ఋణగ్రస్తరాజ్యంగా ఉండవలసినది కాదు.

భారతదేశానికి చెల్లించవలసిన అప్పులను మాత్రమే ఎగబెట్టవచ్చునని కీన్స్ ప్రభువు బ్రిటనకు సలహాయిస్తున్నాడు. కాని, అటువంటి సలహాను ఇతర బ్రిటిషు అధినివేశ రాజ్యాల సమయంలో కీన్స్ ప్రభువు యివ్వజాలడు. కారణమేమిటంటే అవి స్వతంత్రరాజ్యాలు. భారతదేశం బానిసరాజ్యం గనక భారతదేశానికి ఎన్నిబాకీలనైనా బ్రిటను చెల్లించకుండా రద్దుచేయగల్గుతున్నది.

ఈ విధంగా యింగ్లాండునుంచి ఇండియాకు వసూలు కావలసిన బాకీ మొత్తమును ఎగబెట్టుటకు బ్రిటను తీర్మానించి గట్టిగా నిలిచితే, ఈ దేశములోని యుద్ధానంతర ఆర్థిక పునర్నిర్మాణ అంతా పూర్తిగా గంగపాలైనట్లే.

బ్రిటిషువారు చేసిన యుద్ధ యాత్రల కన్నింటికిని ఇండియా ప్రభుత్వానికి అంటగట్టిన ఋణభారమును భారతదేశానికి అంటగట్టుట అక్రమమగుయు, అట్టి ఋణముల భారాన్ని భారతదేశానికి లేకుండా తొలగించవలసినదనియు ఆ విషయమై పరిశీలన చేయుటకొక ఋణ విచారణ మండలిని ఏర్పాటు చేయవలసినదనియు భారతీయులు కోరినప్పుడు అట్టిది సాధ్యము కాలేదనియు ఆ ఋణములన్నియు చాలా పవిత్ర ఋణానుబంధము లనియు కీన్స్ పండితుడు వాదించెను. ఆ ఋణములను భారతదేశ మిస్తాను చెల్లించింది

బ్రిటిషువారి మాటను నమ్మియుండవలసినదని భారతీయులను కోరుచున్నారు. ఈ విధంగా ఇండియానుంచి ఇంగ్లాండుకు వసూలు కావలసిన బాకీలను బ్రిటిషువారు వసూలుచేసికొని, ఇంగ్లాండునుంచి యిండియాకు రావలసిన బాకీ మొత్తమును యివ్వకుండా ఎగకొట్టరలెనని బ్రిటిష్ ప్రముఖులు తీర్మానిస్తూ ఉంటే బ్రిటిషువారియందు భారతదేశానికి, నమ్మకం ఏవిధంగా ఉండగలదు? ఋణబాధ్యతలను నిరాకరిస్తూవు లేమాట విశ్వాసం వృద్ధి అవుతుందా?

మిత్రమండలి సాగించే యుద్ధమునకు కావలసిన ఖర్చులో విశేషభాగం భారతదేశమే భరిస్తుంది గనుక భారతదేశంలోని పేదరైతు పెచ్చుపన్నుల భారమును వహించజాలడనే మాట అసత్యమని కీన్స్ ప్రభువు వాదించాడు. భారతదేశం యీ యుద్ధ భారమును చాలా భరించినమాట నిజమే. కాని అందువల్ల కలిగిన ఫలితం ఏమిటి? దేశంలో కాటకం ఏర్పడింది. బెంగాలు రాష్ట్రంలో లక్షలకొలది జనులు తిండి లేక చచ్చిపోతున్నారు. యుద్ధరంగములో మరణించినవారు యుద్ధవల్లనే చనిపోయినారు. బెంగాలులో చనిపోతున్న వాళ్లుకూడా యుద్ధం మూలంగా చనిపోయినవారై యున్నారు. ప్రజలు వ్యాధిబాధితులైయు, లేదా వారికి మందులుకూడా లభించకుండేదు.

అమెరికనుల కొరకున్ను, ఇంగ్లాండు కొరకున్నూ యీ యుద్ధంలో తగుమేరకు యైన ఖర్చుకూడ ఇండియా గవర్నమెంటు లెక్కలోనే ఖర్చువ్రాస్తే మంచిదనిన్ని, అందువల్ల గవర్నమెంటుపైకం చేదజజానికి లభిస్తూన్నందుగనే దన్నీ కొంత సర్కారు ద్రవ్యం యీ రీతిగా ప్రజలకు లభించడం ప్రజలకు సహాయకరంగా ఉంటుందనిన్ని కీన్స్ ప్రభువు వాదించాడు. కాని, యీ తర్కములు భారతదేశ ఆర్థిక వేత్తలను తృప్తిపరించినట్లగుచున్నది ఈ వాదన నిస్సారమైనదని భారతీయ వేత్తలు గ్రహింపజాలరా? ఆ మాత్రం గ్రహింపజాలని అజ్ఞానులా?

అమెరికావారు భారతదేశానికి ఎక్కువ బంగారమును సప్లయి చేసినట్లయితే, భారతదేశములోని ద్రవ్యోల్బణము (అధికముగా అమలులోనున్న కాగితంనోట్ల చలామణి) తగ్గిపోగలదని లండను నగరములోని ఒక పత్రికా విలేఖరి వ్రాసియున్నాడు. భారతదేశంలోని ప్రజలకు కావలసినది బియ్యమే గాని బంగారం కాదు. ప్రజలు బియ్యం తింటారుగాని బంగారం తినరు. ఒకవేళ ఇండియాకు చెల్లించవలసిన బాకీలను బంగారం రూపంగా చెల్లించినప్పటికీ, కృత్రిమంగా పెంచిన బంగారు ధర ప్రమాణం చెల్లించకుండా ప్రస్తుతం ప్రపంచంలో అంతర్జాతీయంగా అమలునందున్న బంగారుధరను గమనించి ఆ ప్రకారంగా ఇండియాకు బంగారము చెల్లించవలెను.

భారతదేశంలో తిండిలేక మలమల మాడుచున్న జనానికి కావలసిన సరకులను సప్లయి చేయాలి. అందుకై భారతదేశ సరములైన వస్తువుల ఉత్పత్తిని వృద్ధిచెయ్యాలి. భారతదేశం యుద్ధావసర పదార్థములను విశేషంగా సప్లైచేస్తోంది కాని భారతదేశములోని వస్తుసామగ్రుల ఉత్పత్తిని వృద్ధిచేయు విషయమై బ్రిటిషువారు నిర్లక్ష్యం చేస్తున్నారు. మీరు మిక్కిలి భారతదేశానికి బ్రిటిషువారు చెల్లించవలసిన ఋణములను కూడా చెల్లించ ఎగబెట్టుట ఉత్తమమని ఆలోచిస్తున్నారు. ఇటువంటి ప్రలాపనలను చేయుట యుక్తముకాదు.

కేరళంలో కరువు

మదరాసు, జూన్ 6:

మళయాళ దేశమునందు కరువు నివారణకు తను యేర్పాటులు చేయమనియు, ప్రభుత్వంవారు అదనపు పంపు బియ్యం కోటా నెలకు 20000 టన్నులకు పెంచి, అంటే వెంటనే రేషనింగు ప్రారంభించమని కోరుచు, నిన్న సాయంకాలం త్యాగరాయ నగరంలో వి. చంచయ్యగారి అధ్యక్షతన జరిగిన విద్యార్థుల బహిరంగ సభలో తీర్మానింపబడెను.

గుంటూరు మండల ఉపాధ్యాయ పండిత పరిషత్తు

ఈ పరిషత్తుయొక్క సాధారణ సభ్య సమావేశము 11-వ తేదీ మధ్యాహ్నము 3½ గంటలనుండి తెనాలి సంస్కృతకళాశాలలో జరుగును.

జాస్తి వేంకటనరసింహారావు, కార్యదర్శి.

ఉ॥ విజిల్లా రైతు సంఘసమావేశం

ఇచ్ఛాపురం తాలూకా బల్లిపుట్టు గ్రామంలో బార్ల బగన్నాయకులగారి అధ్యక్షతన జిల్లా రైతు సంఘసభ్యుల సాధారణ సమావేశం జరిగింది యం. లక్ష్మయ్యనాయుడు అధ్యక్షులుగా దొదాశం గౌరయ్యగారు ఉపాధ్యక్షులుగా, కొర్ల హరికృష్ణ చౌదరి ప్రధాన కార్యదర్శిగా బి. అప్పలనూరి సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడిరి. కమ్యూనిస్టు పార్టీవారి ప్రచారాన్ని విమర్శించుతూ తీర్మానం చేయబడెను. జిల్లాలోని పరిస్థితులు గురించి ఎప్పటికప్పుడు నివేదికలు తయారుచేయించి అధికారుల కపులను కూడా తీర్మానింపబడెను.

భార్య హత్య

ప్రొద్దుటూరు, జూన్ 4:

కొనకూడూరు నందుండు హుస్సేను పీరాను, తనభార్య హుస్సేనుబిని, 28-5-44 నాడు కత్తెతో కొట్టినట్లును, తరువాత ఆమె చనిపోయినట్లును తెలియుచున్నది. పోలీసువారు విచారణ చేయుచున్నారు.

సంజీవరెడ్డి హత్యా సందర్భంలో

ఇరువురి అరెస్టు

పోలీసువారు కెమికల రామిరెడ్డి, తోటా పెద్ద ఈశ్వరరెడ్డి, పర్లపాడు నందు ఏప్రిల్ 20 న సంజీవరెడ్డి హత్యనిమయై అరెసుచేసి జైలునందు వుంచివున్నారు. పోలీసువారు విచారణ చేయుచున్నారు.

నులయు మా తరువలె వేదదీర్చి, శరీరాంతం గ్రుని వలె చల్లదనం కల్గించును.

శ్రీవిస్ ఆమ్లాతలనూనె అనేక సంవత్సరాల పరిశోధనాఫలితంగా తయారు చేయబడినది. తలవెండ్రుకలను అందముగా పెంచును. వెండ్రుకలను తుమ్మెద రెక్కలవలె నల్లపరచును. మెదడుతో పనిచేయువారికి వరప్రసాదము.

ఎస్. విశ్వనాథం అండ్ కంపెనీ, 44 బందరువీధి, మద్రాసు.



LOVE LETTERS

Confidential correspondence between two souls. A rare collection of 28 private Letters of Love and Romance. Best booklet for lovers. Price Rs. 1/4- postage -/4/- 7(2-56)

PARTAR SINGH ATISH, 59, Lal Chauk, LAHORE.

DIAMOND READY DYERS

Dye your clothes at home at cheap cost in eleven fast and shining colours. Sold every where. Agents wanted at all important towns.

DIAMOND SOAP CO. Bombay No 4

శ్రీ గనోక్రోల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మచిలీపట్టణము.

1943 లో వ్యాపారము 54½ లక్షలు

అమలులోనున్న వ్యాపారము 2½ కోట్లు

ఆస్తులు 55 లక్షలు

ఎక్సెస్ రేష్యో (రెస్యూవర్) 12%

తక్కువ ప్రీమియములకు, సత్వరము నైయములు చెల్లించుటకు, లాభదాయకమైన ఏర్పాట్లకు, దారించేయము సందంతటను ప్రసిద్ధిచెందిన బీమా కంపెనీ.

మద్రాసు బ్రాంచి: ఆంధ్ర ఇన్సూరెన్స్ బిల్డింగ్, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.

బ్రాంచీలు: కలుత్రా, నాగపూర్, ఏర్పాటుచేయు, అనంతపురం, బరంపురం.

ఇత్తడి సామానులు

కాంత యిండస్ట్రియల్ & సైంటిఫిక్ యిన్‌స్ట్రుమెంట్సు ట్రేడింగ్ కంపెనీ,

(నెం. 3, పెయల్‌వార్ స్ట్రీట్, ట్రిప్లికేన్, మదరాసు.)

కుంభకోణము, తిరునల్వేలి, తదితర రకము యిత్తడిసామానుల మాన్యఫాక్చరర్లు మరియు స్టాకిస్టులునై యున్నారు. సామానులన్నియు శ్రేష్ఠమైన లోహముతో చేయబడినవి. బోకు, చిల్లరవర్తకులకు దివ్యమైన తరుణము.

కోరినవారికి ధరలు తెలుపబడును * సంతృప్తికి గ్యారంటీ యివ్వబడును.

ఒకసారి ఆర్డరు యిచ్చి చూడుడు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

Godrej గాడ్రెజ్‌కు ఇంకా మరికొన్ని ప్రశంసలు

నెం. 3.

ANANDJI HARIDAS & CO., LTD.
IRON & STEEL MERCHANTS, AGENTS AND CONTROLLED STOCKISTS.
187, జాపర్‌వైర్లోడు, బొంబాయి.

కవరెస్: ఎ 32/44 బొంబాయి, 29 ఏప్రిలు 1944.

మెస్సర్స్ గాడ్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, లాల్‌బాగ్, పరేల్, బొంబాయి.

మహాశయా,

మీ ఇనుపపెట్టెలు అగ్నిని ప్రతిఘటింపగలవని దృఢవచనమిచ్చుట మాకు మిక్కిలి సంతోషముగా నున్నది; ఈమధ్య ప్రేలుడువలన కలిగిన అగ్నియందు మా 26 ఆంగుళాల 'డి' ఇనుపపెట్టె సుమారు ఒకవారం రోజులు మంటలయందు వుండిపోయినది. కాని మాకు ఆశ్చర్యసంభ్రమములు కలుగునట్లుగా ఆ ఇనుపపెట్టె తెరిచినప్పుడు దానియందున్న పరిస్పీద్రవ్యము మొదలైన వస్తువులు భద్రముగా వున్నవి.

మీ శ్రేయోభిలాషి,

ఆనంద్‌జి హరిదాస్ & కంపెనీ లిమిటెడ్‌కుగాను

(సం.) ఆనంద్ జి హరిదాస్,

మేనేజింగ్ డైరెక్టరు.

అగ్నికి దొంగలను అలవికాకుండా గాడ్రెజ్ చాలాకాలమునుండి ప్రసిద్ధిచెందినది. వారి సంస్థ మందున్న అనేక ప్రశంసాపత్రములకుతోడుగా ఇప్పుడు అనేకమైన కృతజ్ఞతాపత్రములుకూడ చేకూరినవి. ఈమధ్య బొంబాయిలో జరిగిన మందుగుండుప్రేలుడుప్రమాదం ఫలితంగా సంఘటిల్లిన మహాధ్వంసమయంలో గాడ్రెజ్ సేఫులు చేసిన అపారమైన సేవలు ఇంకా కొన్ని ఈక్రింద విశదీకరింపబడినవి. రోజులకొలది అంతులేని అగ్నిజ్వాలలకు ఆహుతిఅయి, తగలబడి కూలిన గృహములతోపాటు కూల్చబడిన గృహములమధ్య విస్కరపడి, అగ్నిని చల్లార్చు ఇంజనుల సహాయం పరిగాలేక ఇటువంటి పూర్వాపరీతమైన అకస్మాత్తుపద్రవములలో ఈ ఇనుపపెట్టెలు తమయందున్న అమూల్యములను ఈవిధముగా సంరక్షించగలవని వీ ఇనుపపెట్టెల నిర్మాతకూడా అనుకొనియుండడు.

ముఖ్యమైనపత్రములు, ఇతర అమూల్యములు భద్రముచేయటానికి నమ్మకమైన సంరక్షణసామగ్రి అత్యావశ్యకం. గవర్నమెంట్లు, బ్యాంకులు, వ్యాపారసంస్థలు, భారతదేశమునందున్న జనబాహుళ్యము "గాడ్రెజ్"నే కోరుతారు. ఎందుకంటే అంతకన్న పుత్తమమైన సామగ్రిలభించనివారికి తెలుసు.

★

మద్రాసు: 164. బ్రాంచ్:

VIJAYSINH & COMPANY,
WOOL MERCHANTS & COMMISSION AGENTS.
13-21, 3-వ వంగ్రాపోల్ లేను పోస్టు, నెం. 4.
బొంబాయి, 5 మే 1944.

మెస్సర్స్ గాడ్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

మహాశయా,

అనేక సంవత్సరాలక్రింపట 30 అంగుళాల ఎత్తుగల రెండు గాడ్రెజ్ సేఫులు కొన్నామని చెప్పుటకు చాలా సంతోషముగా నున్నది. వడ్‌గాది, శామ్యుయల్ స్ట్రీటు నెం. 353 గృహము మా నివాసస్థలము. 1944 ఏప్రిలు 14-వ తేదీన ప్రేలుడుతద్వారా నగరమునందు కలిగిన మహాగ్నికారణంగా మేమున్న గృహము సమూలంగా కూలిపోయినది. అనేక రోజులతర్వాత ఆప్రదేశము బాగుచేసినప్పుడు ఆ రెండు ఇనుపపెట్టెలు సురక్షితముగా వుండుట గమనించితిమి. మా విలువపత్రములు, నగలు, ఆభరణములు ఏవిధమైన నష్టములేక చెక్కుచెదరక లభించినవి. ఈ సంరక్షణలో పుత్తమమైన మీ ఇనుపపెట్టెలను అభినందించుచూ మీకు మా కృతజ్ఞత తెలియబరచుచున్నాము.

మీ శ్రేయోభిలాషి,

(సం) బాయిమోతీబాయి,

కిర్‌చంద్ వూమన్ సీభార్య, వితంతువు.

PURSHOTAM MATHRADAS & CO., LTD.

బొంబాయి, 4 మే 1944.

మెస్సర్స్ గాడ్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

మహాశయా,

బొంబాయిలో అనేక సంవత్సరాలుగా ఎన్నడూ చూచని మహాగ్నివిపత్తు ఏప్రిలు 14-వ తేదీన కలిగినప్పుడు, 80, కాజీసయ్యద్ స్ట్రీటులో మా 'పేకీ' గృహము కూలి విమ్మట పక్కనున్నగృహములు లంగలబడుచుండుటవలన ఆ అగ్ని యందు చిక్కుపడిపోయినది. దాదాపు 8 నుండి 10 రోజులవరకు ఆప్రదేశముచుట్టు కాపాలా వుండి ఆ సమీపానికి పోవడానికే వీలులేకుండా చేయబడినది.

ఈ 'పేకీ'లో మావి రెండు ఇనుపపెట్టె లున్నవి. అందులో బంగారు మీవద్ద కొన్నది. 3 సంవత్సరముల లెక్కపుస్తకములు, 7 లక్షలరూపాయల హుండీలు, అప్పుయిచ్చిన ద్రవ్యానికి రశీదులు, రు. 6,950 నోట్లు మరికొంత చిల్లు దానిలో నున్నవి. ఈ ఇనుపపెట్టెలు అప్పటినుండి తెచ్చి మే 1-వ తేదీన తెరచినప్పుడు మా పుస్తకములు, ధనము, హుండీలు మొదలయినవన్నీ చెక్కుచెదరకుండా వున్నవి. మరోరకమైనబీరువా నున్న ముఖ్యమైన మా పత్రములన్నీ భస్మీపటలం అయిపోయినవి. మీ ఇనుపపెట్టెలు మా కెంతో సంతృప్తి నిచ్చినవి. మీ కంపెనికి ఇంకా అభివృద్ధి కలగవలెనని కోరుచున్నాము.

పురుషోత్తం మథురదాస్ & కంపెనీ లిమిటెడ్‌కుగాను

(సం.) భింజి నాగ్‌జి,

డైరెక్టరు.

గాడ్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.

ఆఫీసులు, ఏజన్సీలు కావలసినచోటనూ అందుకొనగలరు.

మద్రాసు: 164. బ్రాంచ్: బొంబాయి: 230. అహమదాబాద్.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.